## మారేడుగొండ చెరువును పరిశీలించిన మంత్రి సత్యవతి




16లో.. స్త్రీ శిశు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి


# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 31, జులై, 2023 16 పేజీలు


### కోపాకులచెరువు కట్టకు
# పొంచి ఉన్న ప్రమాదం



2 లో..

- వరద తాకిడితో కోతకు గురైన చెరువు కట్ట
- మరోసారి వరదలు వస్తే గండిపడే ప్రమాదం
- ఆందోళనలో ఆయకట్టు రైతులు
- చెరువు కట్టను పరిశీలించిన ఐబి అధికారులు

చెన్నారావుపేట, ప్రభాతవార్త

వందల ఎకరాల్లో ఆయకట్టు కలిగినటువంటి నర్సంపేట డివిజన్‌లోనే విస్తీర్ణంలో నాలుగో స్థానం కలిగినటువంటి చెన్నారావుపేటలోని కోపాకుల చెరువు కట్టకు ప్రమాద గటికలు పొంచి ఉన్నాయి. చెరువుపై వందలాది మంది రైతుల ఆశలు అడియాశలయ్యే పరిస్థితులు నెలకొనగా మరమ్మత్తులు కాగితాలకే పరిమితం అయ్యాయి. మిషన్ కాకతీయ ద్వారా చెన్నారావుపేట గ్రామంలోని కోపాకుల చెరువకు ఎంతో ప్రత్యేకత కలిగి ఉంది.



### వ్యాప్తి చెందుతున్న
# కళ్ల కలక

- ఎర్రగా మారుతున్న నేత్రాలు
- బ్యాక్టీరియా. వైరస్ ద్వారా సంక్రమిస్తున్న వ్యాధి
- ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

మానవుల్లో అతి ముఖ్యమైన జ్ఞానేంద్రియం కన్ను. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్నారు. ముఖంలో రెండు వైపులా అమర్చబడిన నేత్రాలు కెమెరాల వలె పనిచేస్తాయి. కాంతిని గుర్తించి నేత్ర నరాల ద్వారా మెదడుకు సమాచారాన్ని అందించే అవయవం నేత్రం. కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. బయటి, మధ్య, లోపలి పొరలు ఉంటాయి. దీనినే రెటీనా అంటారు. కళ్లు మెదడుకు కిటికీల వంటివి. మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగట్టేవి కళ్లు అని పరిశోధనల్లో వెల్లడైంది.

2 లో..

### ఉసూరమన్న
# ఊరట్టం

- ఇంటింటికి బియ్యం, వంట సరుకుల పంపిణీ
- తక్షణంగా ప్రభుత్వం ఆకలి తీర్చేందుకు సహాయం
- కట్టుబట్టలు, పక్కబట్టలు, కిట్లతో సహా ఇంటింటికి పంపిణీ
- యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- సర్వం కోల్పోయిన ఊరట్టానికి తక్షణ సహాయ చర్యలు
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2 లో..



మేడారం, ప్రభాతవార్త : ప్రకృతి కన్నెర్ర చేసింది. కుండపోత వర్షాలు కురిసాయి. వాగులు, వంకలు, తూములు పొంగి ప్రవహించాయి. మేడారం సమీపంలోని జంపన్నవాగు, ఊరట్టం సమీపంలో గల తూముల వాగు పొంగి ప్రవహించాయి. ఉన్నట్టుండి వరద ప్రవాహం పెరిగింది. ఆ ప్రవాహంలో ఊరట్టంలో పడడంతో ఇళ్ళల్లో ఉన్న వారంతా కట్టుబట్టలతో బయటకు వెళ్ళి పరుగులు తీసి పక్కనే గల గుట్టెక్కారు.

## వాగు నీట మునిగిన పంట పొలాలు

గూడూరు, జూలై 30, ప్రభాతవార్త:

ఎడతెరిపిలేని వర్షాలు కొందరు రైతులకు ఆనందాన్నిస్తే కొందరు రైతులను విశాదంలో ముంచింది. వర్షాలు వెనకాముందైనా వాగు ప్రవహిస్తే తమ పంటలు బాగానే సాగవుతాయని భావించిన మండలంలోని పాకాల వాగు పరీవాహక ప్రాంత రైతులు కొందరు నెల రోజుల క్రితమే నార్లు పోసి నాట్లు వేసారు.



300 ఎకరాల్లో నష్టం జరిగినట్లు నివేదిక

16 లో..

## ఏలిశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:

చల్పాక గ్రామం నుండి పడవలో జంపన్న వాగు దాటి భారీ వర్షాలు, వరదల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న 70 కుటుంబాలకు కిరాణ కిట్‌ల పంపిణీకి హాజరయ్యారు. గ్రామస్తులతో మాట్లాడి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# కోపాకులచెరువు కట్టకు పొంచి ఉన్న ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఆయకట్టు కింద సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. కాగా ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాలతో చెరువులోకి వరద పోటెత్తింది. దీంతో గతంలో కంటే ఊహించని రీతిలో వరద రావడంతో వారం రోజుల వ్యవధిలోనే మత్తడితో పరవళ్లు తొక్కింది. ఎన్నడు లేని విధంగా మత్తడి నేడు నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ఏరులై పారింది.

**400 మీటర్ల పొడవున కోతకు గురైన చెరువు కట్ట...**

కాగా చెరువు కట్ట తూము నుండి మొదలుకొని మత్తడి వరకు కోతకు గురైనట్లు స్పష్టంగా కనిపిస్తుంది వరద తాకిడి పెరగడమే కాకుండా అలలు రావడంతో వరద ఉధృతికి చెరువు కట్ట కోతకు గురైందని రైతులు పేర్కొంటున్నారు. సుమారు మూడు మీటర్ల పొడువు వెడల్పుతో కట్ట ధ్వంసమైందంటున్నారు. మరికొంత దెబ్బతింటే చెరువు తెగే ప్రమాదం నెలకొందంటున్నారు. కట్ట పొడవున ఉన్న చెట్లు మళ్ళ పొదలే కొంత రక్షణగా ఉన్నాయంటున్నారు. సుమారు 400 మీటర్ల పొడవున కట్ట కోతకు గురై దెబ్బతిందంటున్నారు. మరోసారి వరుణుడు ఉగ్రరూపం దాలిస్తే కట్ట ఏ క్షణంలోనైనా తెగే పరిస్థితి ఉందంటున్నారు.

**ఆందోళనలో ఆయకట్టు రైతులు....**

చెరువు కట్ట దెబ్బతిన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పలువురు రైతులు చెరువు కట్టను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువుపైన్నే చెన్నారావుపేట, ఈర్యతండా, ఖాదర్‌పేట, గొల్లపల్లి గ్రామాలు ఆధారపడి ఉన్నాయి. ఆయకట్టుతో పాటు శిఖంలో సైతం వందల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. అలాంటి చెరువుకు ప్రమాద గటికలు సమీపిస్తుండటంతో రైతన్నలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణంలోనైనా గండి పండిందంటే కోలుకోలేని నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందంటున్నారు. క్రింద ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలు నెంబర్ వన్ కాలనీ, చెన్నారావుపేట, జోజిపేట, ఖాదర్‌పేట గ్రామాలన్ని వరద తాకిడికి గురయ్యే పరిస్థితి నెలకొందంటున్నారు. పెను ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కొని నివారణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు.

**కట్టను పరిశీలించిన అధికారులు.. ప్రజాప్రతినిదులు...**

విషయం తెలుసుకున్న ఐబి ఎఇ సురేష్, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, రైతులు మహేందర్‌రెడ్డి చిట్టె లింగయ్య, పిట్టల కొమ్మాలు తదితరులు వెంటనే చెరువు కట్టను సందర్శించారు. దెబ్బతిన్న కట్టను వారు పరిశీలించారు. మత్తడి వరకు వెళ్లి జరిగే నష్టంపై వారు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏఇ సురేష్ విలేకరులతో మాట్లాడుతూ వరద ఉధృతి పెరిగిందంటే తెగే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇందుకు తక్షణమే నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఇసుక బస్తాలతో తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపడుతామన్నారు. దీనిపై పూర్తి నివేదికను అధికారులకు ఉన్నతాధికారులకు చేరవేస్తామన్నారు. సుమారు 8లక్షలు మంజూరి అయ్యేలా చూస్తామని వారు పేర్కొన్నారు.





# ఉసూరమన్న ఊరట్టం



(మొదటి పేజీ తరువాయి..)

ఇండ్లన్ని నీటిలో మునిగి ఇసుక మేటలు వేసి ఊడిపోయాయి. ప్రభుత్వం తక్షణ సహాయం కింద చర్యలు చేపట్టింది. ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఊరట్టం వరద బాధితులకు బియ్యం, వంట సరుకులు, పక్కబట్టలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి 15 కిలోల బియ్యం, వంట సరుకులు, కట్టు బట్టులు, పక్కబట్టలు ఇంటికి పంపిణీ చేస్తూ యజమానులకు ఒప్పచెప్పారు. ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్ ఇంటింటి బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తాడ్వాయి తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్ తెలిపారు. ఆర్.ఐ సునీల్‌కుమార్, వీఆర్ఏలు సహాయక చర్యల్లో సేవలందించారు. అంతేకాకుండా ఇండ్లలో వరదతో ఒండ్రు మట్టి పేరుకుపోయింది. లక్షల్లో నష్టం వాటిల్లింది. గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్దరించేందుకు ట్రాక్టర్లతో స్థంబాలు వేయడం తీగలు చుట్టడం పనులు చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అదికారి వెంకయ్య, డీఎల్పీవో స్వరూప ఆదేశాల మేరకు ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీధర్‌రావులు పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ ట్రాక్టర్లు ఇండ్లలో గల ఒండ్రు మట్టిని కడిగి శుభ్రం చేస్తున్నారు. గ్రామపంచాయతీలు కాటాపురం, దామరవాయి, తంబాపురం, నర్సాపురం, బీరెల్లి, రంగాపురం, గంగారం, తాడ్వాయిల నుండి గ్రామపంచాయతీ కూలీలు సేవలందించడంలో పాల్గొన్నారు.

# వ్యాప్తి చెందుతున్న కళ్ల కలక

(మొదటి పేజీ తరువాయి..)

నేత్రాలు మానవులకు చాలా ప్రధానమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే మనిషి జీవితం అంధకారం అవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ం కూడా రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ

వరద ప్రవాహంతో నిండిపోయాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలు వరద నుండి తేరుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎస్ శాంతికుమారి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్న తరుణంలో వాతావరణంలో మార్పు ఫలితంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం, నిద్ర పోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకు పోవడం, పుషి రావడం, నొప్పి, దురద, మంట తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. నివారణ చర్యల్లో భాగంగా మందులను వాడుతున్నారు. సహజంగా కళ్ల కలక బ్యాక్టీరియా, వైరస్ ద్వారా సంక్రమిస్తుందని డాక్టర్లు అంటున్నారు. బా క్టీరియా ద్వారా సంక్రమిస్తే వారం రోజుల్లో తగ్గుతుందని, వైరస్ అయితే మూడు వారాల వరకు కళ్ల కలకతో భాద పడాల్సి వస్తుందని పేరొ ్కంటున్నారు. పిల్లలకు సోకితే మాత్రం అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. పరిసరాలలో కళ్ల కలకతో ఎవరైనా ఉంటే భౌతిక దూరం పాటించాలని, వారు వాడిన వస్తువులు తాకకూడదని ఒకవేళ వస్తువులను ముట్టుకున్నా చేతులను నీటితో శుభ్రంగా కడుక్కోవాలని, కళ్ల కలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడడం మంచిదని డాక్టర్లు అంటున్నారు. యాంటీ బయాటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికాటింగ్ ఐ డ్రాప్స అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడితే కళ్ల కలక వ్యాధిని నివారించవచ్చంటున్నారు. కళ్లు తెరిచి ఉండడంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించవచ్చు. దీంతో ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే కళ్ల కలక అంటారు. దీనిని ఆంగ్లంలో మద్రాస్ ఐ అని అంటారు. కళ్ల కలక సాధారణ కంటి జబ్బు అయినప్పటికీ అదిలోనే నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తలు పాటిస్తే అరికట్టవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజుకు 10-15 సార్లు చేతులు, కళ్లు శుభ్రం చేసుకోవాలి. కళ్లు నలపకూడదు. మసాలాతో కూడిన ఆహార పదార్ధాలు తినకూడదు. ఎక్కువగా మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలి. గాలి, నీరు, టవల్స్, జేబు రుమాళ్లు వంటి దుస్తుల కారణంగా ఒకరి నుండి మరొకరికి వైరస్ వ్యాపిస్తున్న నేపధ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని నేత్ర నిపుణులు పేర్కొ ంటున్నారు. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. వైరస్ మరింత వేగంగా వ్యాపిస్తుంది. జాగ్రత్తలు పాటిస్తేనే సాధ్యమైనంత తొ ందరలో ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. స్వంత వైద్యంపై ఆధారపడవద్దని నేత్ర వైద్య నిపుణులను సంప్రదిం చాలంటున్నారు. యాంటా బయాటిక్ స్టెరాయిడ్స్ స్వంతంగా వాడకూడదని డాక్టర్లు అంటున్నారు. విశ్రాంతి తీసుకుంటే వారం రోజుల్లో పూర్తిగా తగ్గుతుందని, దృష్టికి హాని ఉండదని వైద్యులు భరోసా ఇస్తున్నారు. కొంత మేరకు అసౌకర్యంగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కంటి శుభ్రత చాలా అవసరమం టున్నారు. కళ్ల కలక సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ సమూహాల కారణంగా వచ్చే ఫొలిక్యులర్ కళ్ల కలకతో ఆసుపత్రులకు వైద్య నిమిత్తం వెళ్తున్నారు. కేసులు పెరుగుతున్న నేపధ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టడంలో నిమగ్నమైంది.

# ఇప్పటి వరకు గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపని అసమర్థ రాష్ట్ర ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చేసి చూపిస్తాం**

**-మాజీ పీసీసీ అధ్యక్షులు వీ.హనుమంతరావు**

భద్రాచలం, ప్రభాతవార్త :

గోదావరి వరదల దృశ్య భద్రాచలం పట్టణం గోదావరి కరకట్ట స్లూయిస్ లాకులు, గిరిజన అభ్యుదయ భవనంలో ఏర్పాటు చేసిన గోదావరి ముంపు వాసుల పునరావాస కేంద్రాన్ని భద్రాచలం శాసనసభ్యులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ పీసీసీ అద్యక్షులు వి.హనుమంతరావు, ఐఎన్‌టీయూసీ సెక్రటరి కొత్త సీతారాములు ఆదివారం సాయంత్రం సందర్శించారు. భద్రాచలం పట్టణం ప్రతి వర్షాకాలంలో ముంపు భారిన పడకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించి భద్రాచలం పట్టణ ముంపు భారీ నుండి కాపాడే ప్రయత్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని వచ్చిన వెంటనే భద్రాచలం పట్టణానికి శాశ్వత పరిష్కారం చేసి చూపిస్తామని, ఇదేవిధంగా ముంపు ప్రాంత వాసులు అందరికి కూడా స్థలాలను కేటాయించి ఇళ్ళు నిర్మాణానికి చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, అడబాల వెంకటేశ్వర్లు, బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, దేవకీ తదితరులు పాల్గొన్నారు..



# కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించిన సిఐ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అధిక వర్షాలు, వరదలు కారణంగా గత నాలుగు రోజులుగా గోదావరి అతివేగంగా ప్రవహించడంతో బూర్గంపహాడ్ నుండి వేలేరు వెళ్లే మార్గంలోనే కొల్లు చెరువు వద్ద భారీ కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్డుని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ పరిశీలించారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో వాహనదారులను ఆపి జాగ్రత్తలు చెప్పారు. వాహనదారులు చివరికి రాకుండా ఇసుక బస్తాలతో హద్దులు పెట్టారు. రాత్రి



వేళల్లో వాహనదారులు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా చూసుకోవాలని స్థానిక ఎస్ఐ రాజకుమార్‌కి సూచనలు చేశారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ నాగబిక్షం పాల్గొన్నారు.

# మంత్రి మండలి సమావేశంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజేషన్ అంశం చర్చించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*

కేయూలోని కాంట్రాక్టు మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో తమ కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆదివారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు నాల్గవరోజు కొనసాగాయి. ఈ దీక్షల ప్రారంభానికి కేయూ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొ.డా.బి.విజయపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెర్లను రెగ్యులరైజేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు కేయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తూ యూనివర్శిటీకి ఎంతోసేవలందిస్తు న్యాక్ ఎ+ రావడానికి తమ వంతుగా ఎంతో కృషి చేశారు. సీఎం రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగులను అందరిని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం మాట ఇస్తే తప్పరు కాబట్టి మీ ఉద్యోగాలను తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు డా.ఓ. రవీందర్ మాట్లాడుతూ ఇటీవల కాంట్రాక్టు అధ్యాపకులను కూడా జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లెక్చరర్లను పాలిటెక్నిక్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్



ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని సవినయంగా కోరుతున్నామని తెలిపారు. మూడవరోజు దీక్షలో కూర్చున్న వారిలో డా.చిర్రారాజు, డా.అలకంటి సునీత, డా.కర్ణకంటి భాగ్యలక్ష్మీ, డా.టి.రాధిక, ఈ.రాజేశ్వరి, డా.వి.ప్రణీత, భాగ్యలక్ష్మీ, డా.బొడిగ సతీష్, సోల్తికిరణ్‌గౌడ్, ఎడ్ల ప్రభాకర్, డా.నిరంజన్ శ్రీనివాస్, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.శ్రీలత, డా.రాధిక, మామిడిలింగయ్య, సుద్దాల విద్యాసాగర్, గోపినాథ్, సాధు రాజేష్, రవికుమార్‌తోపాటు పార్ట్ టైం అధ్యాపకులు తదితరులు సంఘీభావం తెలిపారు.

# విద్యార్థిసంఘాలపై, మీడియా సంస్థలపై ఆంక్షలు విధించే హక్కు విద్యాశాఖ అధికారి దేవసేనకు లేదు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యారినత సంఘాలు, మీడియా సంస్థలు బయటకు తెస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారిణి దేవసేన విద్యార్థి, స్వచ్ఛంద మీడియా సంస్థలపై అనాధికార నిషేధాన్ని, ఆంక్షలు విధించి అమలు చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి నిర్ణయాలు తీసుకునే హక్కు దేవసేనకు లేదని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం కేయూ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో హైస్కూల్ స్థాయి నుంచి యూనివర్శిటీల వరకు ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యారంగంలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తున్న విద్యార్థి సంఘాలు, స్వచ్ఛందసంస్థలు మీడియాను విద్యాసంస్థల్లోకి రానీయకుండా విద్యాశాఖ అధికారులచే అణధికారిక ఆంక్షలు విధించడం కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ, అప్రజస్వామిక పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు



తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారో సీఎం కేసీఆర్ తన మనుమడైన హిమాన్షును అడిగి తెలుసుకోవాలని గుర్తుచేశారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, జిల్లాప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.ప్రవీణ్, సిహెచ్.అరుణ్, కే.సంగీత, ఎ.ప్రవీణ్, అభిరామ్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై బాలుడు మృతి

*బయ్యారం, జులై30 ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై బాలుడు మృతిచెందిన విషాదసంఘటన ఆదివారం బయ్యారం మండలంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి కొత్తగూడెం గ్రామానికి చెందిన ధరావత్ భాస్కర్, కళ్యాణి దంపతుల కుమారుడు అర్జున్(3) ఇంట్లోని రిఫ్రిజియేటర్(ఫ్రిజ్) డోర్ తెరవడానికి ప్రయత్నించగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రసరించి మృతిచెందినట్లు తెలిపారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా మోస్తరు నుండి భారిగా కురిసిన వర్షాలకు ఇల్లు, గోడలు, నేల తడిచి ఉండటం వలన ఫ్రిజ్‌కు విద్యుత్ ప్రసరించి ఉండవచ్చని తెలిపారు. రోజు కళ్ళముందు తిరుగుతు ఆడుకుంటున్న అల్లారు ముద్దుగా పెంచుకుంటుటున్న చిన్నారి బాలుడు షాక్‌కు గురై మరణించడాన్ని



తట్టుకోలేక తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్న తీరును పలువురిని కంటతడిపెట్టించాయి. బాలుడు మృతితో కొత్తగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వం పీఆర్‌సి కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలి

*ఏటూర్‌నాగారం, జూలై 30,ప్రభాతవార్త:*

ప్రభుత్వం పీఆర్‌సి కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్‌టియు ములుగు జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసుధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం కొంత మంది సంఘ నాయకులను తమ గుప్పెట్లో పెట్టుకొని లక్షలమంది ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కులను కాలరాస్తుందని , కేవలం మాటలకే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న తరుణంలో పరిష్కారాన్ని దారి మళ్లిస్తున్నారన్నారు. గత ఆర్థిక సంవత్సంలో ఫెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను ఉపాధ్యాయ ఉద్యోగులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎటువంటి ప్రమోషన్ లేకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయస్థాన పరిధిలోని కేసులను ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## నేరాలు-దారుణాలు

## ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పీవో

*ఏటూర్‌నాగారం, జూలై 30,ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వదలకు ముంపుకు గురైన ఏటూర్‌నాగారం మండంలోని ఎలిశెట్టిపల్లి గ్రామాన్ని ఆదివారం ఐటిడిఏ పీవో అంకిత్ సందర్శించారు. ఈ సందర్భంగా వరదల కారణంగా ముంపుకు గురైన 70 కుటుంబాల వారికి నిత్యవసర సరుకులు ఒకొక్క కుటుంబానికి 25కేజీల బియ్యం, 5 కేజీల కందిపప్పుడు, 3 లీటర్ల పల్లీనూనె, చింతపండు, కారం,ఉప్పు,పసుపు, 3 కేజీల పంచదార, ఒక టవల్, ఒక దుప్పటి చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు గిరిజన సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని ఎంపిడివోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు, జెడ్పీసీఈవో ప్రసూనారాణి, ఎస్‌వో రాజ్ కుమార్, తహసీల్దార్ వీరస్వామి,, ఎంపిడిఓ కుమార్, సీఐ రాజు, చల్పాక ఎంపిటీసీ కోట నర్సింహులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గురుకుల సంక్షేమ పాఠశాలలో దరఖాస్తుల స్వీకరణ

*ఏటూర్‌నాగారం, జూలై 30,ప్రభాతవార్త:*

స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ బాలుర క్రీడా పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు పరిమితి సంఖ్యలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు రీజనల్ కో ఆర్డినేటర్ ఏవి. రాజ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల ఎస్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులు జూలై 31 నుండి ఆగస్టు 5 వ తేదీ వరకు క్రీడా పాఠశాలలో సమర్పించాలని కోరారు. ఆగస్టు 8న ఏటూర్‌నాగారంలోని క్రీడా పాఠశాలలో ఫిజికల్ టెస్టులు నిర్వహించబడుతాయని తెలిపారు. 8వ తేదీ ఉదయం 10. గంటలకు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఆధార్ కార్డు జీరాక్స్, చదువుతున్న పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకొచ్చుకోవాలని కోరారు.

## సేంద్రియ ఎరువులు వాడితేనే పంటల దిగుబడి

*మేడారం, ప్రభాతవార్త :*

సేంద్రియ ఎరువులు వాడితేనే పంటలు దిగుబడి పొందవచ్చునని ఏజెంట్ ముంద్రాతి శ్రీనివాస్ అన్నారు. మేడారం, నార్లాపురం, బయక్కపేట, కన్నెపెల్లి గ్రామాలలో పర్యటించి రైతులను కలుసుకుని ఈ విషయాలపై పలు అంశాలను రైతులకు వివరించారు. ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించే విధంగా వేస్టేజీ సంస్థ ప్రతినిధులు ఎరువుల వాడకంపై తెలిపారు. సేంద్రియ ఎరువులు ఎలాంటి కలుషితం లేకుండా నాణ్యతగా ఉంటాయని, పంటల దిగుబడి ఉంటుందని సూచించారు. సేంద్రియ ఎరువులను వాడిన తరువాత పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లు అయితే పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఎదిగేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కూడా సేంద్రియ ఎరువులతో పంట దిగుబడితో పాటు మందులను వాడినట్లు అయితే ఎలాంటి వ్యాధులు ప్రబలవమన్నారు. మగవాళ్ళు, మహిళలు, యువకులు, పిల్లలు, వన మూలికలతో తయారు చేసిన మాత్రలు, టానికులు ,వంట సరుకులు, రైస్ బ్రెయిన్ ఆయిల్ వంటివి ఎంతో పౌష్టికరమైన అందుబాటులో ఉన్నాయన్నారు. ఏజెన్సీలోని ఇప్పటికే పలు గ్రామాలలో రైతులు తీసుకుపోయారని కాటాపురంలోని రామాలయం పక్కన ఈ ఎరువుల ఆఫీసు ఉందని అక్కడికి వచ్చినట్లు అయితే ఎరువుల అమ్మకాలు తెలుకుంటారని తెలిపారు. అదికారులు కూడా రైతులకు వివరించి దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు అవసరమైన మందులు విక్రయిస్తున్నట్లు తెలిపారు, రసాయనలతో కూడిన కల్తీ మందులను వాడడంతో రకరకాల వ్యాధుల ప్రబలి తక్కువ వయస్సులో ఇబ్బందులు పడడం మరణించడం జరుగుతుందని అన్నారు.


### మారుమూల గ్రామంలో వైద్యశిభిరం ఏర్పాటు

*ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :*

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా ప్రభావితమైన కొండాయి పరిధిలోని దొడ్ల కొత్తూరు గ్రామంలో ఆదివారం వైద్యాధికారులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ సుచరిత(పీడీఎంఒ), డాక్టర్ అన్మిష(పిడిఎంఒ) పాలొన్నారు..

### జన్మనక్షత్రం పేరు మార్పిడి

జిల్లాలోని మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన మాడుగుల సాయిసిద్దార్థ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల జన్మనక్షత్రం చూపెట్టగా వారు పెరు మార్పిడి చేసుకోవాలని సూచించారు. అందుకు బదులుగా మాడుగుల సాయిసిద్ధార్థకు బదులుగా మాడుగుల శివకేశవగా మార్చుకోవాలని సిద్దాంతులు తెలిపారు. అందుకు తల్లిదండ్రులమైన మేము పేరు మార్పిడికి అంగీకరించి పేరు మార్చుకోవాలని అనుకున్నామని తండ్రి వెంకటేశ్వర్లు తెలిపారు.



# కాటారం వార్త

## వాహనాలను రోడ్లపై నిలిపితే చట్టరీత్య చర్యలు

**-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్**

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి ప్రధాన వ్యాపార కూడలిలో రోడ్లపై ఎటువంటి వాహనాలను నిలిపిన, రోడ్లపై వాహనాలను పెట్టిన చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పెట్టిన వారు ఎవరైనా ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. దుకాణాల ముందు వాహనాలు క్రమపద్ధతిలో నిలుపాలన్నారు. లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బాధితునికి మెరుగైన వైద్యం అందించాలి

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*




మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన మెతుకు రాము ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురికాగా హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో అర్ధరాత్రి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సంప్రదించగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడినట్లు తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు బాధిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## కమ్యూనిటీ హల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు బేడబుడగ జంగాల వినతి**

*మల్హర్‌రావు, జూలై 30, ప్రభాతవార్త*

మండలంలోని రుద్రారం గ్రామంలో బేడ బుడగ జంగాల కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆదివారం బేడ బుడగ జంగాల కమిటీ జిల్లా అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం తమకు దళితబంధు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. కమ్యూనిటీ భవనం కోసం తాము స్థలాన్ని కొనుగోలు చేశామని. భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో లింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారంలో అరగుండు, అరమీసంతో నిరసన

**-ప్రభుత్వ ఈరుకు నిరసనగా జీపి కార్మికుల మండిపాటు**

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది వినూత్న రీతిలో నిరసనలు చేపట్టారు. అరగుండు, అరమీసం గీసుకొని వినూత్న రీతిలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా తమ నిరసన గళాన్ని విప్పారు. ఈసందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల మీద కనీస కనికరం చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. కాగా 25వ రోజులో భాగంగా కాటారం మండలానికి చెందిన ఓ ఆర్యవైశ్య కులస్థుడు పంచాయతీ కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు ఆర్యవైశ్య కులసంఘ నాయకులు, ఆర్యవైశ్య కులస్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, శశి కుమార్‌తో పాటు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరుకున్న జీపి కార్మికుల సమ్మె

*మహాముత్తారం, జూలై 30, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ పిలువు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో 25వ రోజుకు చేరుకుంది. ఆదివారం అర్ధనగ్న ప్రదర్శన, వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వటవార్పు కార్యక్రమానికి మండలంలోని జీపి సిబ్బంది అందరికీ జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక-సత్యనారాయణ ఆర్థిక సహాయం చేశారు. వారికి మహాముత్తారం మండల గ్రామ పంచాయతీ కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మహాముత్తారం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

*మహాముత్తారం, జూలై 30, ప్రభాతవార్త*

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వజినేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధింయిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అనపర్తి శ్రీనివాస్(38) అనే వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించి వరంగల్ ఎంజియంలో చికిత్స నిమిత్తం తరలించగా శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## బర్రెకు వినతిపత్రం ఇచ్చిన పంచాయతీ కార్మికుల నిరసన

*నెక్కొండ, జూలై 30, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరుకుంది. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల మండల అధ్యక్షుడు భూక్య నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెలో ఈ రోజు వినూతన్నంగా బర్రెకు వినతిపత్రాన్ని ఇచ్చిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్యనరేష్, ఈదునూరి సాయిలు, మాదారు కృష్ణ, కుమారస్వామి, రవి, శ్రీనివాస్, మోహన్, రాకేష్, లక్ష్మి, సరూప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

*నెక్కొండ, జూలై 30, ప్రభాతవార్త*



నర్సంపేట ఏసీపీగా నియమితులైన పుప్పాల తిరుమల్‌ని నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయనతో పాటు నెక్కొండ బిజెపి అధ్యక్షులు సింగారపు సురేష్, అప్పాలరావుపేట సర్పంచ్ వడ్డె రజిత, సురేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు కక్కెర్ల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, దయ్యాల వెంకన్న, అంబాల రాంగోపాల్, గడ్డల సతీష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మానేరు ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపించాలి

**-మాజీ ఎమ్మెల్యే చంద్రుపటల్ల రాంరెడ్డి**

**-బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

*మల్హర్‌రావు, జూలై 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం చిన్నతూండ్ల, మల్లారం, తాడిచర్ల గ్రామాలలో మానేరు వరద ముంపు ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ రెడ్డి ఆదివారం పర్యటించి నష్టపోయిన వరద బాధితులను ఓదార్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. మానేరు వాగుపై చెక్‌డ్యాం కట్టి మల్హర్‌రావు మండలం, మంథని మండలాల ప్రజల నోటోటన మట్టికొట్టారని అన్నారు. ప్రాజెక్టు వల్ల మంథని ప్రాంతానికి ఎటువంటి మేలు జరుగకపోగా తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. రైతుల పంట పొలాలలో ఇసుక మేటలు, నిలిచి పంటకు పనికి రాకుండా పోయాయని అన్నారు. చెక్‌డ్యామ్‌ల వల్ల తీవ్రంగా రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇవ్వకపోగా ఉన్న గుడిసెల్లో వరద చేరి బట్టలు, నిత్యావసర సరుకులు కొట్టుకపోయే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎటువంటి ఛలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు కంటి తుడుపు చర్యలు మానుకొని శాశ్వత పరిష్కారం చూపించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, అసెంబ్లీ కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, ఓబిసీ మోర్చ మండల అధ్యక్షుడు గంగాధరి సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు దేవేనవేన దేవేందర్, యువ నాయకులు లింగన్నపేట అశోక్, నూకల మహేందర్, సీనీయర్ నాయకులు పులిగంటి రాయమల్లు, పులిగంటి రాకేష్, సుగుణాకర్ రావు, పులిగంటి స్వామి, బీజేవైఎం మంథని పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# సేమ్ టు సేమ్...నో షేమ్ !

**-గత వర్షాకాలం లాగే వరదలు!**

**-లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధం**

**-దశాబ్ధి కాలంలో శాశ్వత చర్యలేవీ?**

**-కబ్జాలో నాలాలు-డ్రైనేజీలు !**

**-పరకాల పురపాలకం వేస్ట్!**

(పరకాల-ప్రభాతవార్త)



వర్షాకాలం వచ్చిందంటే పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధనానికి గురి అవుతాయి.గత వర్షాకాలం(2022)లో కమిషనర్ అన్నమాటలు ఏమిటంటే ఒక్క వర్షపు నీటి చుక్క కూడా గుంతల్లో నిలవరాదు అని.ఆ మాటలకు 13 నెలలు నిండాయి.ఇటీవల కురిసిన వర్షాలకు యధావిధంగా శ్రీనివాస్ కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు జలదిగ్బంధనానికి బలి అయ్యాయి.దీనికి ప్రదాన కారణం నాలాలు, డ్రైనేజీలు కబ్జాకు గురి కావడమేనన్నది వాస్తవం.కొందరు నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్నారు.అలాగే పరకాల-హుజురాబాద్ రూటులో ఇరువైపులా ఉన్న డ్రైనేజీలు కబ్జా చేసుకున్న కమిషనర్,ఆయా వార్డుల కౌన్సిలర్లు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఆ రహదారిలోని డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోయిన తొలగించకపోవడంతో వరద ప్రవాహానికి దారి లేకుండా మారింది.దామెర చెరువుకు ఉన్న 5 తూముల నాలాలు పైడిపెల్లి చెరువు దాక ప్రవహించాలి.కాగా అవి నామరూపాలు లేకుండా పోయాయి.గత ఏడాది వర్షాకాలంలో లాగానే తూతూ మంత్రంగా వరద ప్రవాహానికి జెసిబి సమాయంతో దారి మళ్ళించడం వరకే సరిపోయింది.దశాబ్ద కాలంలో ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతం అవుతోంది.అయిన ఇప్పటివరకు శాశ్వత నివారణ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.దశాబ్ధ కాల టిఆర్ఎస్ పాలనలో, పురపాలక చైర్మన్ గానీ,కౌన్సిలర్లు గానీ లోతట్టు ప్రాంతాలలో చేసిన అభివృద్ధి ఏమిలేదని స్థానికులు అర్పిస్తున్నారు. పాలకవర్గం సమావేశంలో తమ ప్రాంతంలోని సమస్యలను చర్చించాలి.కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేవలం రబ్బర్ స్టాంప్ అన్న తరహా లోనే వ్యవహరించడం పట్ల లోతట్టు ప్రాంత వాసులు తీవ్రంగా నిరసిస్తున్నారు. కేవలం సమస్యలను పరిశీలించినప్పటి వరకే శాశ్వత చర్యలు తీసుకోవాలని ఫోటో షో ఎగ్జిబిషన్‌కే పురపాలకులు పరిమితమని లోతట్టు ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వరుసగా పునరావృతం అవుతున్నా వరద నివారణకు ఇప్పటికైనా శాశ్వత చర్యలు చేపట్టాలని ఆయా బాధిత ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు.




## లయన్స్‌లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

రాయపర్తి, జులై 30, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ వర్దన్నపేట ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గట్టమనేని బాబురావు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో 150 మందికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యాయులు కానూరి వెంకటేశ్వర్లు, పూర్వ జిల్లా కార్యదర్శి కొమురవెల్లి లింగమూర్తి, పూర్వ జిల్లా కోశాధికారి సరికొండ కృష్ణారెడ్డి, జోన్ చైర్మన్ మందాటి సుదర్శన్‌రెడ్డి, క్లబ్ ప్రధానకార్యదర్శి బుద్ద సునీల్‌కుమార్, క్లబ్ కోశాధికారి తేరాల మదు, క్లబ్ నాయకులు గారే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షుడిని పరామర్శించిన ఇనగాల

పరకాల, జులై 30, ప్రభాతవార్త



పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ చందర్ తండ్రి అంకుష్ ఇటీవల మృతి చెందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అంకూష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పిసిసి కో ర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు కొండేటి కొమురరెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు, ప్రధాన కార్యదర్శిలు పబ్బ శ్రీనివాస్, బొచ్చు కటయ్య, వీర్ల దిలీప్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్, బాసాని సుమన్, సీనియర్ నాయకులు ఎండి రంజాన్, రవీందర్ యాదవ్, నాలుబలా కృష్ణయ్య, నడికూడ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం శివ, మీడియా ఇంచార్జి ధర్నా వేణు, ఇనగాల యువసేన అధ్యక్షులు బొచ్చు రాకేష్, దిలీప్, కృష్ణా, ఆలేటి రాజు, చంగల్, దినేష్, సాయి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతతో బిజెపి ప్రభుత్వం

పరకాల, జులై 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఐక్యతతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమనీ పరకాల మాజీ ఎమ్మెల్యే మెలుగూరి భిక్షపతి అన్నారు. ఆదివారం బీసీల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా హైదరబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ రాజేందర్‌ను భిక్షపతి సన్మానించారు.ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ బిజెపి రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిందని రాబోయే ఎన్నికల్లో బీసీ, ఓబీసీల ఐక్యత చాటి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఈటెల రాజేందర్ నాయకత్వంలో పనిచేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యత ఎటువంటిదో అర్ధమవుతుందని అన్నారు.బీసీల అబివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం అందుకే రాష్ట్రంలో కేంద్రంలో బీసీలు బిజెపికి అండగా ఉండాలని రానున్న రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కార్‌లను తేవడంలో బీసీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**-అసోసియేట్ పి.యు మేనేజర్ అక్కల రమేష్**

పరకాల, జులై 30, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రజ్వల్ రైతు ఉత్పాదాల సంఘం,మారి స్వచ్ఛంధ సేవా సంస్థ అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు.ఆదివారం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగు కోసం అడవులు నరికి వేయడం వల్ల వాతావరణ ఉష్ణోగ్రత నేరుగా భూభాగంపై ఏర్పడడం వల్ల రాబోయే తరాలకు నేల సాగుకి అనుకూలంగా మారకుండా ఎడారిగా మారుతుందని అన్నారు.రైతుల తమ పంట క్షేత్రాలలో గేట్ల వెంబడి చెట్లను నాటుకోవాలని,వరద నీటికి నేల కోతకి గురై ప్రాంతాలలో చెట్లను పెంచే విధంగా ప్రజ్వల్ రైతుల ఉత్పాదాల సంఘం నుండి రైతులకు మొక్కలు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ మొక్కలను పర్యావరణ పరిరక్షించడం కొరకై ప్రతి ఒక్కరై పాటుపడాలని అన్నారు.ఈ కార్యరకమంలో నవయుగ సొసైటీ పాలకవర్గ సభ్యైఐన గాజె రాజేందర్, జంగిల్ రవీందర్, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది రవి చందర్, భానుమతి, రాంబాబు, కల్పన, హిమబిందు, సునీల్, ప్రశాంత్, తిరుపతి, బీసిఐ రైతులు కుసుమ అశోక్, గుంగుల రాజిరెడ్డి, బొంత మహేందర్, కోనూరు సతీష్, ఐలి శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు చేయరు..నిధులు ఇవ్వరు !

**-22వ వార్డు కౌన్సిలర్ భద్రయ్య ఆవేదన**

పరకాల, జులై 30, ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ వార్డులోని జయ డీలక్స్ రోడ్డులో డ్రైనేజీ శిథిలమైందని,దానికి మరమ్మత్తు చేయరు, అలాగని నూతన సైడ్ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయరని మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ దుస్థితి గురించి కమిషనర్,చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా నాలుగేళ్లుగా స్పందించడం లేదన్నారు.ఆ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే నిర్మణ పనులు చేయాలని ఆదేశించారు.అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ప్రతి వర్షాకాలం జయా డీలక్స్ వీధి ప్రాంతమంతా సైడ్ కాలువ లేక రోడ్డే డ్రైనేజీగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తన కౌన్సిలర్ పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి పనులకు మంజూరి అభించలేదన్నారు.పనులు చేయాలని ప్రజా ప్రతినిధులు ఎందుకని ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు.ప్రస్తుత వర్షాకాంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని భద్రయ్య కోరారు.

## పరకాలకు వరద మరిచిపోని పీడకల !

**-నష్టాన్ని కలిగించి..కన్నీలను మిగిల్చి**

**-చుట్టపు చూపులకు నోచుకోని దైన్యస్థితి**

పరకాల-ప్రభాతవార్త



అల్పపీడన వర్షాల వరద పరకాల ప్రాంత ప్రజలకు మరిచిపోలేని ఒక పీడకల..జనాలకు కన్నీటీ కష్టాలు, నష్టాన్ని మిగిల్చింది. రహదారులను తెంచేసి చుట్టపు చూపులకు వెళ్లకుండా చేసింది.ముఖ్యంగా లోతట్టు ప్రాంతా వారికి అపార నష్టాన్ని కలిగించింది.వరద ఉదృతిని నివాసాలే నాలాలుగా మారిపోయాయి.ఇంట్లోని వస్తువులు,నిత్యావసర సరుకులు వరదలో కొట్టుకుపోయాయి.ఆ లోతట్టు ప్రాంతాలలో ఇంటిముందు పెట్టిన వాహనాలు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి.రహదారుల్లో రోడ్డు కొట్టుకుపోగా రాకపోకలు లేక ప్రయాణికులు అనేక ఇక్కట్ల పాలవుతున్నారు.పరకాల నుంచి వెళ్లే ప్రధాన రహదారులు వరద ఉధృతికి ధ్వంసం అయ్యాయి.లోతట్టు ప్రాంతాల వారి పిరిస్థతి మరీ అద్వానంగా మారింది.ఇండ్ల బురద నీరు ప్రవహించగా పేరుకుపోయిన బురద చెత్తాచెదరం తొలంగించలేని దుర్భర పరిస్థితి నెలకొందని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే నల్లా నీరు నాలుగు రోజులుగా నిలిచిపోయింది.బురద,చెత్తా పేరుకుపోయి దుర్గంధ భరితంగా మారింది.అసలే సీజనల్ వ్యాధులు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ఆ ప్రాంత వాసులు బిక్కుబిక్కుమంటున్నారు.ఇప్పటికైనా శాశ్వత నివారణ చర్యలు అనివార్యమని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు అంటున్నారు.



# నర్సంపేట వార్త

## వర్షాధార బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణి


*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని 10వ వార్డులో నిరుపేదలైన వర్షాధార బాధితులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులను ఆ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టిపద్మ ప్రసాద్ పంపిణి చేశారు. భారీ వర్షాలకు కొన్ని గృహాలలోకి వరద నీరు వచ్చి చేరడంతో మున్సిపాలిటీ వెనుక ప్రాంతంలో కుటుంబ సభ్యుల జీవనం అస్తవ్యస్థం కావడంతో అట్టి పరిస్థితికి చలించిన వార్డు కౌన్సిలర్ నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఇందుకు వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, నాడెం సాంబయ్య, వలస సత్యం, మామిడాల బిక్షపతి, ముస్కు రాజేందర్, ఆరెపెల్లి బాబు, శేర్ల శ్రీనివాస్, దోర్నాల కర్ణాకర్, దోర్నాల రవి, పున్నం రాజు, పస్థం క్రిష్ణ, గార్య శ్రీకాంత్, కొలువుల హరీష్, ఆవుల శ్రీకాంత్, కుక్కల మల్లయ్య, శ్రీను, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఇద్దరు వార్డు సభ్యుల చేరిక

*ఖానాపురం, జులై 30, ప్రభాతవార్త*



ఖానాపురం మండలం కొత్తూరు గ్రామ వార్డు సభ్యులు అజ్మీర రాజు నాయక్, జెరిపోతుల రాధిక అజయ్, బాణోతు శ్రీనివాస్‌లు గత కొంతకాలంగా కొత్తూరు బిఆర్ఎస్ నాయకులు అవలంభిస్తున్న విధివిధానాలు నచ్చక, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శాకమూరి ముఖేష్ చౌదరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చెడిపాక ఉపేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె ముస్తఫా, ఎస్టీ సెల్ అధ్యక్షులు భానుప్రసాద్, కొత్తూరు గ్రామ సీనియర్ నాయకులు కోరె రాములు, వల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధుంపురంలో ఒకరి ఆత్మహత్య

*చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త*

ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెల్దండి జ్యోతిబసు(56) అనే వ్యక్తి గిరిగిరి వ్యాపారం చేస్తుంటాడన్నారు. రోజు మాదిరిగానే తన కార్యక్రమాలు ముగించుకొని ఇంటికి వెళ్లాడన్నారు. సాయంత్రం వరకు కూడా రాకపోవడంతో పనికి వెళ్లి వచ్చిన వారి భార్య చూసే సరికే ఇంట్లో ఉరివేసుకొని వ్రేలాడుతూ కనిపించాడన్నారు. జ్యోతిబసు ముగ్ధుంపురం, రాజపల్లి, చెన్నారావుపేట, పాతముగ్ధుంపురం గ్రామస్తులందరికి ఎంతో సుపరిచితుడు ఈ గ్రామాల్లోనే ఉదయం సాయంత్రం పూట గిరిగిరి నడుపుతూ అందరితో ఎంతో చనువుగా ఉండేవాడన్నారు. అంతేగాక గతంలో ఇతను సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో డైరెక్టర్‌గా గెలుపొందాడన్నారు. ఈయన మృతితో గ్రామాల్లో విశాద చాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య కుమారుడు ఉన్నారన్నారు. కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎకరాకు పదివేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట సిపిఐ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జలద్రిగ్భందంలో రైతుల పంటలు కొట్టుకుపోయి ఇసుకదిబ్బెల్లాగా తయారయ్యాయని నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వరదల్లో మరణించిన వారికి 25లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇండ్లు కూలిన వారికి నష్టపరిహారం ఇచ్చి పక్కా గృహాలు కట్టించాలని, డ్రైనేజీలు యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపట్టాలని వరదలు వర్షాలు వచ్చినప్పుడు ఎలాంటి సమస్య పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యులు అక్కపెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, జిల్లా నాయకులు పాలక కవిత, ఇల్లందుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ,బాలల అక్రమ రావాణాను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలి

*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*

మానవ,బాలల అక్రమ రావాణాను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, జులై-30 సందర్భంగా స్థానిక విజ్‌డమ్ పాఠశాల హాస్టల్ బాలబాలికలతో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా ర్యాలీని పాఠశాల డైరెక్టర్ జావిద్ ఝుండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో బాలబాలికలు మానవ, బాలల అక్రమ రవాణాను వ్యతిరేకిద్దాం అని నినాదాలు ఇచ్చారు. అనంతరం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ,బాలల అక్రమ రావాణాను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మానవ బాలల అక్రమ రావాణా హీనమైన నేరం అని, ఈ అక్రమ రావాణాను నిరోధిద్దాం, అరికట్టడానికి అందరం కృషి చేద్దామని తెలియజేశారు. అక్రమ రావాణాను ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలే



ఎక్కువగా గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ఆకర్షనీయమైన మాయ మాటలకు, వారి ప్రలోభాలకు ఆడపిల్లలు, మహిళలు గురికకాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎవ్వరి మీదనైనా ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే చైల్డ్‌లైన్-1098 మరియు పోలీస్-100 హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేసి సహయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ జావిద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, వార్డెన్లు, ఉపాధ్యాయ సిబ్బంది సుమన్, గణేష్, ఆంజనేయులు, మధు, ఖాజా పాషా, హారిక, అనూప, హాస్టల్ బాలబాలికలు పాల్గొన్నారు.

## అతివేగాన్ని తగ్గించండి ప్రమాదాలు నివారించండి

*నల్లబెల్లి, జులై 30, ప్రభాతవార్త*

అతివేగవంతో వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా వేగాన్ని తగ్గించుకొని సురక్షితంగా ఇల్లు చేరాలని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటరమణ కిరాణం షాపు యజమాని నీల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రానికి సంబందించిన ప్రధాన రహదారి నుండి జాతీయ రహదారికి వెళ్లే దారిలో మద్దెలవాగు సమీపంలో మూలమలుపు వద్ద తరుచు వాహన ప్రమాదాలు జరగడంతో కొంత మంది ప్రాణాలు పోగొట్టుకోగా మరికొందరు గాయాలకు గురైన సంఘటన దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రానికి చెందిన నీల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో తన మూల మలుపు వద్ద ప్రమాదాల నివారణ కోసం వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా సూచికా బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిదానమే ప్రధానం అని పెద్దల మాటను సద్దన్నం మూటగా ప్రతి వాహనదారుడు అతివేగాన్ని పూర్తిగా తగ్గించుకొని సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాదిత కుటుంబాలకు ఎంత ఇబ్బంది జరుగుతుందో ఆలోచించుకోవాలని అదేవిధంగా ప్రమాదానికి గురైన వారిని నమ్ముకున్న కుటుంబాలు ఎంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో నిత్యం చూస్తున్నామో ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అతివేగాన్ని తగ్గించుకొని వాహనాన్ని నడుపుకుంటూ సురక్షితంగా ఇల్లు చేరాలని ఆయన




వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. సూచిక బోర్డు ఏర్పాటు చేయడంతో శ్రీనివాస్‌ను మండల ప్రజలు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*నల్లబెల్లి, జులై 30, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల కేంద్రంలో 25వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వంపై నిరసనగా వివిధ రూపాలలో సమ్మె చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వము మా న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసిందిగా గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేయుచున్నారు. లేని పక్షంలో సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పడాల రాజు, కుమారస్వామి, ఈరుల రవి, చిన్ని రాజేష్, డి రాజు, కుమార్, తరుణ్, టీ రాజు, చిరంజీవి, రామ వెన్నెల, అడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు నగదు అందజేత

చిట్యాల రూరల్, జూలై 30 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సామ యాదిరెడ్డి, సుంకరి యాదమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతి చెందిన ఒక్కో భాధిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన రూ. 20 వేల నగదును ట్రస్టు సభ్యులు ఆదివారం భాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, ఎండి బషీర్, పోలగోని శంకరయ్య, వేముల లింగయ్య, అనంతుల శంకరయ్య, సాగర్ల రాములు, మర్రి రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిట్యాల, జూలై 30 ప్రభాతవార్త

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని లబ్దిదారులు హాజరు కావాలని ఆయన ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# సామాజికవేత్త బిఎల్ఆర్‌కు సన్మానం

మాడ్గులపల్లి, జులై 30 ప్రభాతవార్త



సామాజిక వేత్త మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిని ఆదివారం టిబిఆర్ఎస్ జిల్లా ఇంచార్జి పుల్లెం సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బిఎల్ఆర్‌ను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఈశ్వరబంధం, కళ్యాణమస్తుతోపాటు కరోనా సమయంలో కరోనా కిట్ పంపిణీ లాంటి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మడబోయిన అర్జున్, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుట్టల కృపయ్య, ఎంపిటిసి బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన బుడిగే పెంటయ్య గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

2రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ మత్స్యకారుల సంఘం చైర్మన్‌గా బత్తేం బాలరాజు, వైస్ చైర్మన్‌గా ఎర్రె మల్లేశం ఎన్నికైనందున వారిని ఆదివారం రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ సన్మానించారు. జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి చల్లూరు చిన్న పోచయ్య, పిట్టల కృష్ణమూర్తి, గొరెనుకల సంజీవ, బోయిని సిద్ధులు, బత్తేం నర్సింహులు, పిట్టల సాయిలు, తుమ్మలి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం నాటికిన 25వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మర్రి యాకయ్య మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు పదుల వయస్సులో అర్ధశతాబ్ధపు జ్ఞాపకాలు

## - అలరించిన 1974- 75 బ్యాచ్ గెట్ టూ గెదర్

గరిడేపల్లి, జూలై30 ప్రభాతవార్త

వారందరిది ఆరుపదులు దాటిన వయస్సు ఈవయస్సులో పాఠశాలలో 7వతరగతి నుంచి పదవతరగతి వరకు చదివిన పూర్వ విద్యార్ధులందరు గెట్ టూ గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఆరుపదుల వయస్సులో అర్ధశతాబ్ధపు తియ్యటి జ్ఞాపకాలను అందరు పంచుకున్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలోని ప్రభుత్వ పా ఠశాలలో 1974- 75 సంవత్సరంలో చదివిన విద్యార్థులందరు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. అప్పటి విద్యార్థులు నేడు ఆరు పదుల వయస్సు దాటి వివిధ హోదాల్లో ఉన్నారు. అయినప్పటికి స్నేహితులు అందరు అనుకుని ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకున్నారు. సుమారు 50 సంవత్సరాల అనంతరం అందరు ఒకే దగ్గర అది తాము చదువుకున్న పాఠశాలలో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకోవటం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. వారు చదువుకున సమయంలో విద్యను బోధించిన



ఉపాధ్యాయులను ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి హితోదికంగా సహయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని పూర్వవిద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో లింగబోయిన రామకృష్ణ, పయిడిమర్రి నర్సింహరావు, నక్క మట్టయ్య, జోగు వెంకటరెడ్డి, సుందరి లక్ష్మీనారాయణ, వేనేపల్లి సత్యనారాయణ, అందె వెంకటేశ్వర్లు, జోగు శంభిరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## బిజెపి నాయకులు డా.పల్నాటి వెంకటరెడ్డి

మాడ్గులపల్లి, జులై 30 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులై పనిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు పివిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.పల్నాటి వెంకటరెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండల గుర్రప్పగూడెం గ్రామంలో ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధృడమైన సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సుస్థిరమైన అభివృద్ధిని సాధిస్తూ ప్రపంచంలో భారతదేశం గౌరవాన్ని ఇనుమడింప చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు తీసుకుని వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీని బలమైన శక్తిగా మార్చాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పల్నాటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంఎల్ఎ

వేములపల్లి, జులై 30 ప్రభాతవార్త

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ శీలం పెద్దబిక్షమయ్య(89) ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి బిక్షమయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిక్షమయ్య మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన తంగెళ్ల లచ్చమ్మ అనారోగ్యంతో మరణించారు. లచ్చమ్మ మృతదేహానికి జూలకంటి శ్రద్ధాంజలి ఘటించారు. బిక్షమయ్య మృతికి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్; రావులపెంట గ్రామ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి సంధ్యాల శ్రీరామ్ రెడ్డి, వార్డు సభ్యుడు శీలం సైదులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సిపిఎం గ్రామశాఖ అధ్యక్షుడు కందుల నాగిరెడ్డి, పోలబోయిన వరలక్ష్మీ, శీలం చిన్నసైదులు, సీతారాములు, శ్రీరాములు, తదితరులు జోహార్లు అర్పించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బరిగె బాలయ్య అనారోగ్యంతో మరణిచడంతో వారిని పరామర్శించి, రూ.2,500 ఆర్థిక సహాయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్ యాదవ్, బరిగే మహేందర్, గ్రామబూత్ అధ్యక్షులు తాటికొండ నరసింహులు, కనకరాజు, శ్రీకాంత్, ప్రకాష్, కొండయ్య, మహేందర్, వెంకటయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి, జులై 30 ప్రభాతవార్త

సిపిఎం సీనియర్‌నాయకుడు, వేములపల్లి-2 ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య ప్రణీత్‌రెడ్డి మామ చల్లబొట్ల లక్ష్మారెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సిపిఎం నాయకుడు చల్లబొట్ల లక్ష్మారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్; వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి, మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు, నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



వేములపల్లి, జులై 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సేవలు అభినందనీయమని రావులపెంట సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన శీలం పెద్దబిక్షం మృతిచెందగా ఆదివారం మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులు 300మందికి అవసరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు కందుల నాగిరెడ్డి, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు శీలం సైదులు, రేవెల్లి రామచంద్రు, ఎస్‌సి సెల్ నాయకుడు కత్తుల సైదులు, బిఆర్ఎస్ నాయకులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, ధరణికోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది



### ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం అమలు చేయాలి

### పంట భీమాను నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వమే

### పదివేల ఆర్థిక సహాయం ఇస్తామని ఇప్పటికి ఇవ్వలేదు

### మృతుల కుటుంబాలకు 3లక్షల కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

### కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి చీఫ్ కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఇటీవల కురిసన భారీ వర్షాల వలన హనుమకొండ, వరంగల్‌లో ముంపుకు గురైనటువంటి రామన్నపేట, ఎస్ఆర్‌నగర్, బిఆర్‌నగర్ ప్రాంతాలలో కేంద్ర మంత్రి వర్యులు, బిజెపి రాష్ట్ర అద్యక్షులు జి.కిషన్‌రెడ్డితో బిజెపి బృందం పర్యటించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ పంట నష్టపోయిన రైతులకు పదివేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట భీమా పథకం నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి పంట భీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై రైతులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా రైతులకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంట భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వరదల విషయం తెలియగానే కేంద్ర హోమ్‌మంత్రి హమీద్‌షాతో మాట్లాడాము. ఆయన వెంటనే రెండు ఆర్టీ హెలిక్యాప్టర్లను పది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించారు. వరద బీభత్సం కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు వివిధ శాఖల కేంద్ర ప్రభుత్వ అధికారులు నేటి నుంచి ముపు ప్రాంతాల్లో పర్యటిస్తారు. 900 కోట్లకు పైగా ఉన్నా ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయం అందిచవచ్చన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ క్రింద మృతులకు నాలుగు లక్షల రూపాయలు ఇవ్వచ్చన్నారు. పట్టణ ప్రాంతాల్లో కాల్వలు కబ్జాలు కావడం పూడిక తీత పనులు చేయకపోవడం వల్లే వరదలు ముంచెత్తాయి. వరంగల్ నగరంలో ప్రతి యేటా వరదలు వస్తున్నాయి. ఈ వరదలకు శాశ్వత పరిష్కారం ఆలోచించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? వరదల వల్ల జరిగిన ప్రాణ, ఆస్థి నష్టాలను అంచనా వేసి నష్ట పోయిన వారిని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వరద బాధితులకు యుద్ద ప్రాతిపాదికన సహాయ సహకారాలు అందించాలన్నారు. అనేక జిల్లాల్లో ప్రజలు నష్టపోయారన్నారు. పంట నష్టం, పశునష్టం, ఎక్కువగా జరిగింది. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. బిజెపి పార్టీ బృందాలు వరద సహాయక కేంద్రాలలో తిరుగుతున్నాయన్నారు. కేంద్రం బాధితులకు అండగా ఉంటుంది. విపత్తు నిర్వాహణకు సంబందించి కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడానికి ఉపయోగించాలన్నారు. వరద బాదితులకు నేటి నుంచి వరద నష్టం వివరాలు సేకరిస్తారన్నారు. మృతుల కుటుంబాలకు ఇచ్చే రూ.4లక్షల పరిహారంలో రూ.3లక్షలు కేంద్రానివే అన్నారు. ముంపు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు వారి ఆస్తులు, పశు సంపద అంటే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ వరదల వల్ల స్పష్టంగా తెలంగాణ ప్రజలకు అర్థమైందన్నారు. సాదారణంగా వరదలతో నష్టం జరిగిన కొన్ని రోజుల తర్వాత నస్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. కానీ తెలంగాణలో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలు యుద్ద ప్రాతిపాదకన రంగంలోకి దిగాయి. వరదలతో చిక్కుకున్న వారిని రక్షించడానికి స్థానిక నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే కేంద్రం హెలిక్యాప్టర్లను రంగంలోకి దింపిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన వారిని ఆదుకోవడానికి బిజెపి శ్రేణులు ఎక్కడికక్కడ సహాయ సహకారాలను అందిస్తున్నాయన్నారు. ఈ పర్యటనలో కిషన్‌రెడ్డితో పాటు బిజెపి హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎంపిలు గరికపాటి మోహన్‌రావు, చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ధర్మరావు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా ఇంచార్జి డా.వి.మురళీధర్‌గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అద్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్, డా.పెసరు విజయచందర్‌రెడ్డి, రావుల కిషన్, కోరబోయిన సాంబయ్య, డా.సిరంగి సంతోష్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఎడ్ల అశోక్‌రెడ్డి, కుసుమ సతీష్, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్‌రెడ్డి, జలగం అనిత, రంజిత్‌రావు, రవినాయక్, రెండు జిల్లాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఈ నెల 31వ తేది(సోమవారం) జీడబ్ల్యూఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల శిక్షణ (ఎలక్షన్ ట్రైనింగ్) ఉండడం వల్ల రద్దు చేస్తున్నట్లు జీ.డబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా నేడోక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయానికి రాకూడదని కోరారు.

## మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి

### సెర్ప్ సిఈఓ గౌతమ్ పోట్రు



**చిట్యాల, జూలై 30, ప్రభాతవార్త**

బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక పరిపుష్టిని సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ సిఈఓ గౌతమ్ పోట్రు అన్నారు. మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎఫ్‌పిసికి సంబంధించిన డైరెక్టర్‌లు సెర్ప్ సిబ్బంది, మహిళ సంఘాలతో మూడు మండలాల స్థాయిలో అవగాహన సదసుస్సను ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో డిఆర్డఇఓ పిడి పురుషోత్తం, అదనపు డిఆర్ఓ సురేష్, డిపిఎంలు, ఎస్ఎన్ మేనేజర్లు, ఏపిఎం, సిసి, జడ్ఎస్, విఓఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓపెన్‌కాస్ట్ నీటితో పంట పొలాలు పూర్తిగ ధ్వంసం

### ఆందోళనలో నగరంపల్లి రైతులు

### సుమారు 50ఎకరాల పంటలో ఇసుక, రాళ్ల మేటలు

### సింగరేణి అధికారుల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



**గణపురం, జూలై 30, ప్రభాతవార్త**

గణపురం మండలంలోని నగరపల్లి సమీపంలో ఉన్నటువంటి సింగరేణి ఓపెన్ కాస్ట్ ఓసి త్రీ లోని వరద నీరు నగరంపల్లి శివారు పొలాల మీదుగా వెళ్లి పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని నగరంపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల వివరాల మేరకు..సర్వే నంబర్ 318లో గల సుమారు 50ఎకరాల పంట భూముల సాగు చేసుకోగా ఓపెన్‌కాస్ట్ ఓసీ త్రీ, కొండంపల్లి వరద నీటిని దిగువకు వదలకుండా తమ పంట పొలాలపై నుండి నీటిని వెళ్లేటట్లు కాలువలు తీయడంతో తమపంట పొలాలు వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయి ఇసుకమేటలు రాళ్ల ఏర్పడడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దెబ్బతిన్న పంటలను సింగరేణి అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు ఏకమై ఆందోళనలు చేపడుతామని రైతులు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు కోడారి వీరమల్లు, మునిగాల చిలకయ్య, తొట్ల కొమురయ్య, వీడబోయిన రాజయ్య, తాటికంటి చేరాలు, ఈడబోయిన మల్లేష్, పంజా రాజయ్య, పరమాల రవి, భాషబోయిన రవి, వంగ మహేందర్, వీడబోయిన బద్రి, విడబోయిన రవి, చిన్న సమ్మయ్య, దోమ్మటి సాంభయ్య, సంతోష్, నగేష్ తదితరులు ఉన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త**

ఎలాంటి స్వార్ధ్య రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలకు తావు లేకుండా కేవలం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా కృషి చేస్తున్నానని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు, ప్రభుత్వాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక, నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగున్నర సంవత్సరాలలో పట్టనంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. నర్సంపేట పట్టణ ముఖ చిత్రమే మారిపోయిందన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక నిధులు తెచ్చింది నేనే అన్నారు. నర్సంపేట ప్రాంతము అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతంది. నా తపనంతా ఈ ప్రాంత భవిష్యత్ తరాల కొరనే తప్ప, ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు నాకు లేవు, ఉండబోవన్నారు. ప్రజా జీవితంలో విమ్మలు లేని ప్రయాణమే అతి గొప్ప ప్రతిభా పురస్కారం, అదే లక్ష్యంతో పనిచేస్తున్నా.. ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి కొరకు అద్భుంగా కృషి చేస్తున్న ప్రభుత్వ పని తీరును గ్రౌండ్‌లోకి తీసుకెళ్లండి. ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు, మీ అందరి ఐక్యత సహాయ సహకారాలతో ఈ స్థాయిలో నర్సంపేట పట్టణాభివృద్ధి సాధ్యమైంది. ప్రతిపక్షాల చౌకబారు విమర్శలకు అసత్య ప్రచారాలకు ఎక్కడా కృంగిపోకుండా మనం చేసిన ప్రగతిని చూపుతో వారికి సమాధానం చెబుదాం. అంటే నియోజకవర్గంలో నిత్యం ప్రజల మద్య, పోతే హైదరాబాద్ అభివృద్ధి పనుల కొరకు. మీ సహకారం, ఆశీస్సులు ఉన్నంతకాలం మన పార్టీకి తిరుగులేదు. నిత్యం ప్రజలకు కావాల్సిన బాగోగులు చూడడం తప్ప సవాళ్ల చాలెంజులు విసిరే సంస్కృతి మనది కాదు. కాంట్రవర్సీలకు దూరంగా ఉంటూ ప్రజలతో మరింతగా మమేకమవుతూ ఉండండి. సంక్షేమం అభివృద్ధితో పాటు సోషల్ రిఫార్మ్స్ దిశగా ఆలోచన ఉంటుంది. గతంలో పోల్చితే నర్సంపేట పట్టణంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రధానంగా రూ.6 కోట్లతో ఆడిటోరియం నిర్మాణం. రూ.80 కోట్లతో 650 పడకల జిల్లా ఆసుపత్రి మంజూరు, తుది దశలో నిర్మాణ పనులు. వరంగల్ జిల్లా చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజి మంజూరు. రూ.2 కోట్లతో దోబిఘాట్ల మంజూరు. రానున్న 4 దశాబ్దాలకు సరిపడా 37 లక్షల లీటర్ల సామార్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్‌లను నర్సంపేట పట్టణంలో నిర్మించడం జరిగిందన్నారు. మూడున్నర కి.మీ మేరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు గతంలో 18 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఉండగా ప్రస్తుతం తెలంగాణ వచ్చాక 42 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి చివరి ఇంటి వరకు విద్యుత్ తీగలను ఏర్పాటు చేయడం జరిగింది. రూ.7 కోట్లతో (వెజ్, నాన్‌వెజ్, ఫ్రూట్స్, పూల, ఫిష్) ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్ మంజూరు చేసుకొని నిర్మాణం పనులు కూడా చివరి దశకు చేరుకోవడం జరిగిందన్నారు. 124 రకాల వైద్య పరీక్షలలో డయాలసీస్ కేంద్రం ఏర్పాటు లాంటివి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే అభివృద్ధి పనులు వాటి కోసం నేను చేసిన కృషి అంతా ఇంతా కాదు. మరోసారి నర్సంపేట గడ్డ మీద గులాభి జెండ ఎగురవేయుటలో కిలక పాత్ర పోషిస్తున్న పార్టీ శ్రేణులందరికీ ధన్యవాదాలు. ఇదే రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతం కొరకు అందరు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బీఆర్ఎస్ రాష్ట్ర, డైరెక్టర్ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాద్యులు, పలు విభాగాల పట్టణ కమిటీల అద్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, కౌన్సిలర్లు, కార్మిక యూనియన్ అద్యక్షులు, మహిళా సంఘాల నాయకురాలు, వార్డు అధ్యక్షులు, సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.




# వరంగల్‌లో పర్యటించిన కిషన్ రెడ్డి

## జిల్లా బిజెపి శ్రేణుతో కలిసి నగరంలో పర్యటన

## నగర సమస్యలను మంత్రికి వివరించిన నాయకులు



**వరంగల్ జూలై30 ప్రభాతవార్త:** గతవారం రోజులుగా గ్రేటర్ వరంగల్ మహానగరంలో కురిసిన వర్షాల కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారిన కాలనీలను ఆదివారం కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి జిల్లా నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు స్థానిక నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం నగరంలోని బిఆర్ నగర్, రాజీవ్‌గ గాంధీ నగర్‌తో పాటు పలుకాలనీల్లో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ వరంగల్‌లో నీట మునిగిన కాలనీ వాసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. నగరం నీట మునిగి ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని సహాయక చర్యల విషయంలో రాజకీయం చేయదలుచు కోలేదని ప్రజలు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారని పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా సమిష్టి కృషితో బాధితులను ఆదుకోవాలని అన్నారు. జరిగిన నష్టంపై కేంద్రం దృష్టికి తీసుకు పోతానని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధైర్యంగా పరిస్థితులను అదిగ మించాలని అన్నారు. వర్షాల కారణంగా నగర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఎన్నో కష్టాలు పడుతున్నారని ఇలాంటి విపత్తులు జరగడం బాధాకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, గుండే విజయరామారావు, ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి,త రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా, ఎర్రబెల్లి ప్రధీప్ రావు, బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, భైరి శ్యాంసుందర్, మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు పతాదికారులు డివిజన్ బూత్ అద్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్స్‌కాలనీ సిఐని కలిసిన బిజెపి నాయకులు



**వరంగల్ క్రైం జూలై30 ప్రభావార్త:** వరంగల్ మిల్స్‌కాలనీ సిఐ టి.సురేష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంధర్బంగా వరంగల్ జిల్లా బిజెపి నాయకులు చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కేశెట్టి భాస్కర్, దుష్ట శివకుమార్, ఆడెపు రాజేశ్, ఆడెపు మురలి తదితనులు సాల్గొన్నారు.

# గల్లంతైన కుటుంబాలను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా

## గడ్డం మహలక్ష్మీ మృతదేహం కోసం గాలింలచాలని కలెక్టర్‌కు ఆదేశం

## రూ.4లక్షల సహాయం అందిస్తామని భరోసానిచ్చిన కిషన్ రెడ్డి

**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో వరదలకు గల్లంతైన గడ్డం మహలక్ష్మీ, గంగిడి సరోజన కుటుంబాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈమేరకు వారి కుటింబీకులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. గడ్డం మహలక్ష్మీ మృతదేహం కోసం గాలించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కాగా ఇదే గ్రామానికి చెందిన గల్లంతయిన మృతదేహలకు గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రూ.4లక్షల సహాయం అందిస్తామని భరోసానిచ్చారు. వారితో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజి మంజూరి హర్షనీయం

**నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి గత పాలకులు ఎవరు చేయలేని సాహసాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సాహసం చేసి మెడికల్ కాలేజిని మంజూరి చేయించడం హర్షనీయమని ఎమ్మెల్యే చిన్ననాటి స్నేహితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్దిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. 1988-89వ సంవత్సరం పదో తరగతి బ్యాచ్ ఎమ్మెల్యే పెద్దితో సహా చదువుకున్న సహచర మిత్రులు ఎమ్మెల్యేకు పూలబోకే ఇవ్వడంతో పాటు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా అందరిని ఏకం చేసి తెలంగాణ ఏర్పాటు ఉద్యమమే ఊపిరిగా అహర్నిషలు పోరాడిన నిజమైన ఉద్యమకారుడు సుదర్శన్‌రెడ్డి అని తాను అనుకున్నది సాధించడం కోసం, అందరి కోసం పోరాడే ప్రతిమ గల వ్యక్తిగా దేశాంతరాలకు తెలిసిపోయిందన్నారు. నర్సంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మునుముందు ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిత్రులు చల్లా దేవేందర్‌రెడ్డి, జక్కుల రమేష్, నీల శ్రీనివాస్, కొండి రవీందర్, అమరేందర్, పరికి రత్నం, సామల అశోక్, గోపాల్, వీరస్వామి,పరిపూర్ణచారి,బిక్షపతి,రామారావు,అశోక్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# వరద బాదితులకు అండగా నర్సంపేట సిటిజన్ ఫోరం



**నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన అతివృష్టి ఆకస్మిక వరదలతో నిరాశ్రయులైన ఆదివాసీలకు నర్సంపేట సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లు, ఇతర సామాగ్రి పంపిణి చేశారు. నర్సంపేట సిటిజన్ ఫోరం కన్వీనర్ డా.పెండెం భాస్కర్, బాద్యులు డా.జయుడు, అడ్వకేట్ కోడం శ్రీధర్, కోదాటి గోపాలకృష్ణ, మోతె ఇంద్రసేనారెడ్డి, మోతే రంగారెడ్డి, నాడెం శాంతికుమార్, గుండం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో 20 క్వింటాళ్ల బియ్యం, దుప్పట్లు, ఇతర సామాగ్రి ములుగు జిల్లా, తాడువాయి మండలం, ఊరటం కొండాయి, దొడ్ల గ్రామాల ప్రజలకు ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ నర్సంపేట సిటిజన్ ఫోరంకు చెందిన వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, జర్నలిస్టులు మానవతంతో స్పందించి ఆదివాసీ ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నర్సంపేట సిటిజన్ ఫోరం బాధ్యులు డా.జయుడు మాట్లాడుతూ వరద ముప్పు వలన అంటూ వ్యాదులు ప్రభలకుండా గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎంపి దయాకర్ కనబడుట లేదు

## వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్లో పిర్యాదు

## నగర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా రాకపోయేసరికి ఆవేదన

## ప్రజలకు జవాబుదారి తనంగా లేని ఎంపి ఎందులకు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూలై30 ప్రభాతవార్త:** వరంగల్ లోక్ సభ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు పసునూరి దయాకర్ గత కొన్ని వత్సరాలుగా నగర ప్రజలకు అందుబాటులో లేకపోయే సరికి ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు బిజెపి శ్రేణులతో కలిసి వరంగల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అనంతరం నూతనంగా భాధ్యతు స్వీకరించిన ఇన్స్‌పెక్టర్ టి.సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా గ్రేటర్ వరంగల్ జలదిగ్బందంలో చిక్కుకుని విలవిల లాడుతుంటే సంధర్శించడానికి కూడా రాకపోయేసరికి ఆవేధన వ్యక్తం చేస్తూ స్థానికి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకోసం రాకపోతే ఎలాంటప్పుడు వస్తాడో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజల ఓట్లతో రెండు దపాలుగా లోక్‌సభ సభ్యులుగా గెలిచి ప్రజలపై నిర్లక్ష్యం తగదని ప్రజల అవసరానికి అందుబాటులో లేకపోతే ప్రజలు ఏమని అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ఎంపి దయాకర్ ప్రజలకు జవాబుదారి తనంగా ఉండడం ఒకవేళ ఇష్టం లేకుంటే రాజీనామా చేయాలని ప్రజలకు సేవ చేసే నాయకున్ని ఎన్నుకుంటారిని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఐటి,సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, ఇనుముల అరుణ్, మాచర్ల రవిందర్,మాచర్ల చిన్నారావు,ఓం ప్రకాష్ కొలారియా పాల్గొన్నారు.

# మాదిగ విశ్వరూపం సభకు కదలి రావాలి

## మాదిగ ఎంప్లాయిష్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జి పల్లె ఉదయ్

**వరంగల్ జూలై30 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ సాధనకోసం హైదరాబాద్ ఆగస్టు రెండవ వారంలో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసహబను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఇంచార్జి పల్లె ఉదయ్ పిలుపునిచ్చారు. ఆదివారం కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు మాదిగ ఉద్యోగులు పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్నారని అందులకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులై కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు కొత్తూరి ప్రభాకర్, తోట శ్రీనివాస్ మాదిగ, ఈఎస్‌డి డిపార్ట్‌మెంట్ ఇంచార్జి బొచ్చు ఆనంద్ మాదిగ, ఎంజిఎం డిపార్ట్‌మెంట్ ఏకు అశోక్ కుమార్ మాదిగ, ఎంజిఎం ఔట్‌సోర్సింగ్ డిపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ జన్ను ఆనంద్ మాదిగ, సికెఎం యూనిట్ ఇంచార్జి పేర్ల సురేందర్ మాదిగ, వరంగల్ పాలిటెక్నిక్ ఇంచార్జి జన్ను అనిల్ మాదిగ, వై యుగుందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## డా.సుగుణాకర్‌రాజుపై న్యాయస్థానం ద్వారా చర్యలు తీసుకుంటా

**- పడుగుల దామోదర్**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తప్పుడు రిపోర్టులు ఇచ్చే వైద్యుడు ఉద్యోగంలో ఉంటే చాలామంది అమాయకులు, పేదలు అన్యాయానికి గురవుతారని, డాక్టర్ సుగుణాకర్‌రాజుపై పూర్తిస్థాయిలో సివిల్ క్రిమినల్ డిపార్ట్‌మెంట్ పరమైన చర్యలు న్యాయస్థానం ద్వారా తీసుకుంటానని బాధితుడు పడుగుల దామోదర్ ఆరోపించారు. పడుగుల దామోదర్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డా.సుగుణాకర్‌రాజు 2011లో తప్పుడు మెడికల్ సర్టిఫికెట్‌ను తనకు వ్యతిరేకంగా ఇవ్వడంతో తాను, తన కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లడమే కాకుండా ఉద్యోగం నుంచి మూడునెలలు సస్పెండ్ కావడం జరిగిందని, తన తండ్రి మానసిక క్షోభతో మరణించడం జరిగిందన్నారు. తాను గత పన్నెండు సంవత్సరాల నుంచి ఏపీ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కోటిలో డా.సుగుణాకర్‌రాజుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి వెళ్లితే సుగుణాకర్‌రాజు కొంతమంది గుండాలతో తనపై దాడికి ప్రయత్నం చేయగా సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సుగుణాకర్‌రాజును హెచ్చరించి పంపించి వేశారని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మే29, 2023న సుగుణాకర్‌రాజుపై సస్పెండ్ వేటు వేయడం జరిగిందని, కాగా, ఆయన తనపై స్థానిక పత్రికలలో అసత్య ప్రచారం, ఎన్ఎంసీపై దుష్ప్రచారం చేస్తుండడంతో వాస్తవాలు తెలియచేయడం కోసమే ఈరోజు విలేకరుల సమావేశంలో వివరించడం జరుగుతుందన్నారు. డాక్టర్ సుగుణాకర్‌రాజు ఒక వైద్యునిగా ఉండి వీధిరౌడీలా ప్రవర్తించడం మానుకోవాలని, ఈవిషయమై వరంగల్ సీపీ రంగనాథ్‌కు సోమవారం స్వయంగా కలిసి ఫిర్యాదు చేస్తానని తెలియచేశారు.

## భారీ వర్షాలతో జిల్లాలో నష్టం అంచనా



*జనగామ, జూలై 30 ప్రభాతవార్త :*
జనగామ జిల్లా వ్యాప్తగా పదిరోజులుగా కురిసిన భార వర్షాలతో కూడిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా చీటకోడూరు, నవాబుపేట గండరామారం, స్టేషన్‌ఘన్‌పూర్, మైలారం రిజర్వాయర్లు మత్తళ్ల పోస్తుండగా, ఆరు పశువులు మృతిచెందగా వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా దెబ్బతినగా ఆరు ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 20చెరువులకు గండ్లు పడగా, 28చోట్ల కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్లు కోతకు గురయ్యాయి. అదేవిధంగా రఘునాథపల్లి మండలం మాదారం నుంచి దాసారం గూడెం, లింగాలఘణపురం -పటేల్‌గూడెం, వెల్దండ-నర్మెట, జనగామ మండల పరిధిలోని ఎర్రగొల్లపహాడ్-పెద్దతండా-గోపిరాజుపల్లి, గానుగుపహాడ్ గ్రామం జనగామ-నర్మెట ప్రధాన రహదారి, చీటకోడూరు-చౌడారం, అడవికేశ్వాపూర్-వెంకిర్యాల, అడవికేశ్వాపూర్-కన్నెబోయినగూడెం, ఎల్లంల-సిద్దెంకి, గోపిరాజుపల్లి-కేసిరెడ్డిపల్లి గ్రామాల మధ్యరాకపోకలు నేటికి ప్రారంభం కాలేదు.

## మతత్వం వద్దు మానవత్వం ముద్దు

**-మణిపూర్ అల్లర్లు**
**ఆపాలంటూ శాంతిర్యాలీ**
**- మణిపూర్ ఘటన దేశానికి**
**సిగ్గుచేటు**
**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**




*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 30 ప్రభాతవార్త :*
మణిపూర్‌లో మహిళలపై జరిగిన పాశవికమైన ఘటనలను నిరసిస్తూ, ఖండిస్తూ మణిపూర్‌లో శాంతినెలకొనాలంటూ డివిజన్ కేంద్రంలో పునీత నిర్మలమాత దేవాలయం సంఘం ఆధ్వర్యంలో అక్కడినుంచి బస్టాండ్ వద్దగల అంబేద్కర్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటన ఒక హేయమైన చర్యగా సభ్యసమాజం తలదించుకునేలా ఉందని తెలిపారు. అక్కడ శాంతి, మతసామరసనయం నెలకొనాలన్న ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మతోన్మాద సంఘ విద్రోహ శక్తులు 153చర్చిలను ఏడువేల ఇండ్లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. దీనివల్ల సుమారు 50వేల మంది నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా సంఘటనలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మహిళలను వివస్త్రనుచేసి కాల్చి చంపడం పాశవికమన్నారు. మణిపూర్ ఘటనలకు ప్రధాని మోడీ బాధ్యత వహించాలన్నారు. నిందితులు ఏ స్థాయి వారైనా ఎక్కడ ఉన్నా విడిచిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యేరాజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, ఫాదర్ థామస్ కిరణ్, సంఘ పెద్దలు సింగపురం రాజు, వెంకటయ్య, రవి, తాటికొండ మధు పాల్గొన్నారు.

## శాతవాహన రైలునుంచి జారిపడి ట్రాన్స్‌జెండర్ మృతి

*రఘునాథపల్లి, జూలై 30 ప్రభాతవార్త :*



శాతవాహన ట్రైన్ వెళ్లుతుండగా దిగబోతు ప్రమాదవశాత్తు కాలుజారి ట్రాన్స్ జెండర్ దివ్య రైలుకిందపడి మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెఇపిన వివరాల ప్రకారం సంగెం మండలం వెలుగూరు స్టేషన్ తూర్పు తండాకు చెందిన ట్రాన్స్‌జెండర్ బదావత్ అనిల్ అలియాస్ దివ్య(25) సికింద్రాబాద్ నుంచి శాతవాహన రైలులో కాజీపేటకు బయలుదేరి వస్తున్న దివ్య రైలు రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకోగానే రెండో నంబర్ ప్లాట్‌ఫాం పైనుంచి రైలు నెమ్మదిగా వెళ్లుతున్న క్రమంలో రైలు దిగబోతు ప్రమాదవశాత్తు కాలుజారి రైలుకింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అదే రైలులో ప్రయాణిస్తున్న మృతుడి స్వగ్రామానికి చెందిన బానోతు బాలు అనే వ్యక్తి అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటనపై రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 25వ రోజుకు చేరుకున్న జీపీ కార్మికుల సమ్మె

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 30 ప్రభాతవార్త :*
జీపీ ఉద్యోగ కార్మికులు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు కందాలోజు రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేసి పీఎఫ్ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానిన కోరారు. తమ సమస్యలు తీర్చాలంటూ 25రోజులుగా సమ్మెచేస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీపీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడితోపాటు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ కార్యదర్శి రావుల జగన్నాథం, కాసాని పెద్దులు, ఇస్లావత్ రాజశేఖర్, రాజు, అనిల్, లాజర్, బోసు రాజేంద్రప్రసాద్, కుంభం రాజు, వినయ్, గుర్రం పెంటమ్మ, గోవిందు లక్ష్మి, సింగపురం కొమురమ్మ, పీరమ్మ పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ నూతన అధ్యక్షులుగా లెఫ్టినెంట్ కల్నల్ డా.మాచర్ల బిక్షపతి

*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*
లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ 49వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం స్థానిక సాయిరాం కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా అట్టహాసంగా జిల్లా గవర్నర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గంను ఉప జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా ప్రమాణం చేయించారు. 2023-24సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, కార్యదర్శిగా కాసాల సంతోష్‌కుమార్, కోశాధికారిగా మాశెట్టి సంతోష్ కార్యవర్గ సభ్యులచే ప్రమాణం చేయించారు. నూతన సభ్యులుగా చేరిన వారిచే రీజియన్ చైర్మన్‌రాపాక విజయ్ ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కన్న పరశురాములు, ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ సేవలు చాలా గొప్పవని, ఉన్నతమైనవి అని కొనియాడారు. డాక్టర్ మాచర్ల భిక్షపతి ఎన్నో సేవలు చేశారని ఇకముందుకూడా ఇలానే ఎప్పుడు చేయాలని కోరుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమానికి అనుసంధానంగా ప్రస్తుత వాతావరణ మార్పులు అధిక వర్షాల వలన పేదవారికి చద్దర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పేద విద్యార్థినికి ఒక సంవత్సరం ఫీజును చెల్లించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్‌తోపాటు జిల్లా అధికార బృందం, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ వి.ప్రసాద్‌రావు, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, రాజశేఖర్‌రెడ్డి, జోన్‌చైర్మన్ జైన రమేష్, పజ్జూరి గోపయ్య, జయహరి, డాక్టర్ సిహెచ్.రాజమౌళి, కృష్ణరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రమోద్, బజాజ్, మర్యాల అశోక్, అల్లాడి ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.



# భారీవర్షం నష్టం నివేదికను కేంద్రానికి పంపించడానికే జిల్లాసందర్శన

**- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్‌రెడ్డి**



*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా గతపది రోజుల తరబడి కురిసిన భారీవర్షాల నేపథ్యంలో కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నివేదికను కేంద్రానికి పంపించడానికి భారతీయ జనతాపార్టీ ముందుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా బీజేపీ కార్యాలయానికి కిషన్‌రెడ్డి విచ్చేయగా జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతోసన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డిలతో కలిసి మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత పదిరోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు నిలువ నీడలేని పరిస్థితి ఉన్నదని, వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడానికి వారికి మానసిక ధైర్యం అందించడానికి బీజేపీ పార్టీ బృందాలు వరద సహాయ కేంద్రాలలో తిరుగుతాయని, మూడురోజుల పాటు పార్టీనుంచి అన్ని జిల్లాలకు భారీ వర్షానికి కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నివేదికను కేంద్రా నికి పంపించడానికి బీజేపీ ముందుకొచ్చిందని తెలిపా రు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, లేగ రామ్మోహన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, మాదాసు వెంకటేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, దుబ్బా రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, శ్రీనివాస్, సత్యం, గుజ్జుల నారాయణ, తదిత రులు పాల్గొన్నారు.

## సోయం బాబూరావును బీజేపీనుంచి సస్పెండ్‌చేయాలని మంత్రి కిషన్‌రెడ్డికి వినతి

*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*



లంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని పార్లమెంట్‌లో మాట్లాడినందుకు గాను సోయం బాబురావును బీజేపీ పార్టీనుంచి సస్పెండ్ చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రివర్యులు గంగాపురం కిషన్‌రెడ్డికి ఎల్‌పీహెచ్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీరస్వామినాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నష్టమైన నివేదికను కేంద్రానికి అందించేందుకు గాను జిల్లాను సందర్శించిన సందర్భంగా ఎల్‌పీహెచ్ఎస్ నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందచేసి వివరించారు. స్పందించిన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సోయం బాబురావు వ్యాఖ్యలు అతడి వ్యక్తి గతమని, పార్టీతో సంబంధం లేదని, తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ పార్టీ ఎస్టీ లంబాడీలకోసం అనేక కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. అలాగే తెలంగాణలో ఎస్టీ రిజర్వేషన్ పెంచకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని, తెలంగాణలో ఎస్టీ రిజర్వేషన్ పెంచడం కోసం బీజేపీ కృషిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఎఐబీఎస్ఎస్ వాసునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ స్వామినాయక్, కౌన్సిలర్ వాంకుడోతు అనిత, ఎల్‌హెచ్‌పీఎస్ నరేష్‌నాయక్, జీవీఎస్ రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైదా వారి కుంటలోని అక్రమ కట్టడాల తొలగింపు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 30 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌ఫూర్ డివిజన్‌కేంద్రంలోని సర్వే నంబర్ 627లోని సైదా వారి కుంటలో అక్రమ కట్టడాలు జరిగాయి. అది అసైన్డ్ భూమి కావడంతో స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు ఆదివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్, వీఆర్ఏ శివ, అభిలుజేసీబీ సహాయంతో అక్రమ కట్టడాలను తొలగించారు.



## క్యాంపు కార్యాలయంలో జరిగిన గొడవ పట్ల చింతిస్తున్నాం

**- ఎంపిపి విజేందర్**

*చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త*

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుకోకుండా జరిగిన ఘటన పట్ల తాను చింతిస్తున్నానని చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 15న క్యాంపు కార్యాలయంలో ఎంపిపి, వైస్ ఎంపిపిల మధ్య మాట మాట పెరుగగా ఆవేశానికి లోనైనా ఎంపిపి వైస్ ఎంపిపి కృష్ణారెడ్డిపై చేయి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఎంపిపి తన కార్యాలయంలో పత్రికాముఖంగా తాను పొరపాటు చేశానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇట్టి ఘటన ఆత్మరక్షణ కోసం యాదృచ్ఛికంగా జరిగిందే తాప్ప తాను కావాలని చేసింది కాదన్నారు. ఇందుకు తాను విచారం వ్యక్తం చేస్తూ క్షమపణ కోరుతున్నానన్నారు. కాగా తాను ఒక నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తి చేపడుతూ పార్టీలో కార్యకర్తగా చేరానన్నారు. తనపై నమ్మకంతో కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు జల్లి నుండి 2019లో ఎంపిటిసిగా గెలుపొంది ఎంపిపిగా ఉన్నత పదవి లభించిందన్నారు. నాటి నుండి తాను పార్టీ అభివృద్ధి, మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నాలుగు సంవత్సరాల పాటు పదవిలో ఉంటూ పార్టీ విధేయుడిగా పనిచేస్తున్నానన్నారు. ఇందుకు ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులకు తోటి ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు, సహకార సంఘాల బాధ్యులకు తాను కృతజ్ఞత తెలుపుతున్నానన్నారు. అలాగే తనను సస్పెన్షన్ అవిశ్వాసం పెడుతూ తీర్మాణించారన్నారు. ఇట్టి తీర్మాణాన్ని వెనక్కి తీసుకొని మరో ఏడాది పాటు పదవిలో కొనసాగేలా తాను వేడుకుంటానన్నారు.

## ఆయకట్టుకు సాగునీటి విడుదల

*చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త*



చెన్నారావుపేటలోని కోపాకులచెరువు నీటి విడుదల ఆదివారం చేపట్టారు. చెరువు పూర్తి స్థాయిలో నిండి మత్తడి పోసింది. కాగా ప్రస్తుతం ఖరీఫ్ సాగులో వరి నార్లు మొదలయ్యాయి. వరి నాట్ల కోసం సాగు నీటి విడుదల కోసం తూము వద్ద పూజలు చేశారు. మేరకు గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య ఆధ్వర్యంలో సాగునీటి విడుదల ప్రారంభించరు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెరువులో రెంటు పంటలకు సరిపడా సాగుజలాలు ఉన్నాయన్నారు. మరో రెండు నెలల పాటు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అయినప్పటికి సాగునీటిని వృదా చేయకుండా రైతులు నీటిని వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, రైతులు, మహేందర్‌రెడ్డి, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, పరకాల కొమురయ్య, హంస భద్రయ్య, కొమ్మాలు తదితరులు ఉన్నారు.

# పాలకుర్తి వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, జూలై 30 ప్రభాతవార్త :*



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి సింగిరెడ్డి రామచంద్రారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్, తిప్పారపు మమత, గుర్రాల లక్ష్మణ్, ముసిపట్ల అశోక్, సింగపురం రవి, ఎడ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి పర్యటన

*లింగాలఘణపురం, జూలై 30 ప్రభాతవార్త :*



మండలంలోని చీటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు మాతృమూర్తి అయిన ఉప్పల పద్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా భారాస రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కిష్టగూడెం గ్రామంలో భారాస యువ నాయకులు యాకన్న స్వల్ప అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా నేలపోగుల గ్రామంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యక్తిగత డ్రైవర్ భీమగాని అనిల్ తండ్రి శ్రీనివాస్ శనివారం మరణించగా ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వంశీధర్‌రెడ్డితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు గిరిజనులపైన చేసిన అనుచిత్య వాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఎఐబీఎస్ఎస్ వాసునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ స్వామినాయక్, కౌన్సిలర్ వాంకుడోతు అనిత, ఎల్‌హెచ్‌పీఎస్ నరేష్‌నాయక్, జీవీఎస్ రాజేందర్‌నాయక్, గోర్షింగ్‌నాయక్, లచ్చిరాం నాయక్, డాక్టర్ రఘునాయక్, డాక్టర్ బాలాజీనాయక్, లచ్చిరాంనాయక్, గుర్సింగ్ నాయక్, నవీన్, రవి, శివరాం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అట్టడుగు వర్గాల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

**-బహుజన ఐక్య సంఘం**

**రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు**

*భూపాలపల్లి రూరల్, జూలై 30, ప్రభాతవార్త*

అట్టడుగు వర్గాల రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. అట్టడుగు వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా అందరినీ ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించడానికి ఏర్పాటు చేసిన బహుజన ఐక్య సంఘం(బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక) జండాను, ప్రతులను బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘాల జాతీయ నాయకులు అంబర్‌పేట్ శంకర్ ముదిరాజ్‌ని కలిసినట్లు తెలిపారు. వారు కూడా తమ పూర్తి మద్ధతును ప్రకటిస్తూ ఆశీర్వదించినట్లు ప్రకటనలో తెలిపారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య దేశంగా పిలువబడే మన దేశానికి భారత రాజ్యాంగం ఆత్మ, ప్రాణం లాంటిదని అన్నారు. పీడిత కులాల చేతిలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే అందకారం నుండి అధికారం వైపు బానిసత్వం నుండి రాజ్యాధికారం వైపు పయనించాలన్నారు. చిచ్చుపెట్టి కలవకుండా, కలవనీయకుండా పన్నిన కుట్రలకు రోజులు చెల్లాయన్నారు. బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, ప్రధాన కార్యదర్శి కొండ రవీందర్, ట్రెజరీ ఐట్ల పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో వరద నష్టంపై సర్వే

**-అధైర్యపడొద్దు అండగా ఉంటాం : జడ్పీటీసీ సాగర్**

*చిట్యాల, జూలై 30, ప్రభాతవార్త*



మండలంలోని చైన్‌పాక గ్రామంలో జరిగిన వరద నష్టాన్ని ఆర్ఐ రాజు, జడ్పీటీసీ సాగర్‌తో కలిసి సర్వే చేపట్టారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రత్యేక చొరవతో బాధితులందరికీ పరిహారం అందేలా చూడడం జరుగుతుందని జడ్పీటీసీ భరోసా ఇచ్చారు. బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని అన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్రమంత్రికి వినతి

*భూపాలపల్లి రూరల్, జూలై 30, ప్రభాతవార్త*



మండలంలోని మోరంచపల్లి వరద ప్రభావిత ప్రజలను పరిస్థితులను తెలుసుకోవడానికి వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జయశంకర్ భూపాలపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, కర్ర జైపాల్ రెడ్డి, గుడూరు నరేందర్ రెడ్డి, సామల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లి వరద బాధితులకు టిపీటీఎఫ్ నిత్యావసర సరుకుల పంపిణీ

**-సమాజం పట్ల బాధ్యత చాటిన ఉపాధ్యాయ సంఘం**

*భూపాలపల్లి రూరల్, జూలై 30, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రొగ్రెసివన టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లా శాఖల ఆధ్వర్యంలో మోరంచపల్లి గ్రామ వదర నిర్వాసితుల్లో 90కుటుంబాలకు, సుమారు 80వేలతో 14రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రెండు జిల్లాల ప్రధాన కార్యదర్శులు పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, సేవా నాయక్, నాయకులు బలాస్థి రమేష్, ఎ.రాజు ఆర్.సంపత్, బి,సమ్మయ్య, ఆర్.ఉపేందర్, టి,రవీందర్, ఎస్.విద్యాసాగర్, జి.వెంకట్రామనర్సయ్య, బాలాజీ, ఏ.యాకయ్యలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు 30 లక్షలు చెల్లించాలి

*కోల్‌బెల్ట్, జూలై30, ప్రభాతవార్త*

వర్షాల కారణంగా చనిపోయిన మోరంచపల్లి గ్రామానికి చెందిన కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామానికి తీరని నష్టం జరిగిందని, ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగిందని, ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. సింగరేణి యాజమాన్యం డిస్ట్రిక్ మినరల్ ఫండ్ నుండి రూ.2 కోట్లను విడుదల చేసేందుకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి చొరవ చూపాలని కోరారు. మోరంచపల్లి గ్రామస్తులను ఆదుకోవటం కోసం భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుల వేతనం నుండి 1000 చొప్పున రికవరి చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని అన్ని కార్మిక సంఘాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి యాజమాన్యంను కోరిందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకుల సిరంగి రాజయ్య, మంగళంపల్లి బాలరాజు, సంది జనార్ధన్, వేణుగోపాల్, బండి శ్రీనివాస్, పోనగంటి క్రిష్ణ, బండి వెంకటేష్, సిహెచ్ లక్ష్మినారాయణ, కూతురు కుమార్, గట్టురాజు, రాజేష్, రాంచందర్, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## పునరావాసంకు 100 కోట్లు కేటాయించాలి

*కోల్‌బెల్ట్, జూలై30, ప్రభాతవార్త*

జలదిగ్బందంలో చిక్కుకున్న మోరంచపల్లి గ్రామంకు 100 కేటాయించి పునరావాసం కల్పించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, రైతు స్వరాజ్య వేదిక కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్ డిమాండ్ చేశారు. ఆదివారం వర్షం కారణంగా ముంపు గురయిన మోరంచపల్లి గ్రామంను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం బాధితులకు అన్నదానం నిర్వహించారు. వరదల మూలంగా మోరంచపల్లి గ్రామానికి చెందిన కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అన్నారు. వరద తాకిడికి గురయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శంకర్, మార్క వెంకన్న, లెనిన్, నాగేష్, మంజుల, సరోజ తదితరులు పాల్గోన్నారు.



## కొత్తవాగ్ధానాలకు తెరలేపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి**

*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*



వాగ్ధానాలను మరిచపోయి కొత్త వాగ్ధానాలు ఇచ్చి ప్రజలను మాయ చేయడంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను మించిన మోసకారి లేదని ప్రజలు వాస్తవాలను గ్రహించరాని రాభోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ బిజెపి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వందలాది మంది డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తుదారుల లబ్ధిదారులతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి నాయకత్వంలో నర్సంపేట పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు ఆదివారం ధర్నా నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ అర్హులైన పేదలంరికీ వెంటనే వెంటనే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాకు అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం రేవూరి ప్రకాష్‌రెడ్డి, శాసన సభ్యులుగా పనిచేసిన కాలంలోనే అభివృద్ధి చెందిందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని దోచుకొని దాచుకున్నారే తప్ప చేసిన అభివద్ధి ఏమి లేదని అన్నారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ వచ్చే ఎన్నికలలో బిజెపినే అధికారంలోకి వస్తుందని రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రజలను ఆశీర్వదించి శాసన సభ్యులుగా గెలిపించి నర్సంపేట గడ్డపై కాషాయపు జెండా రెపరెపలాడించడం ఖాయమని అన్నారు.

## బాదిత కుటుంబానికి మిత్రుల చేయూత

*చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబానికి తోటి మిత్రులు ఆదివారం ఆర్ధిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పిట్టల కార్తిక్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు అతనితో పాటు పదో తరగతి చదువుకున్న 1993-94వ విద్యాసంవత్సరం మిత్రులు కార్తిక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమవంతు సహాయంగా రూపాయలు 36500 వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి బిక్షపతిగౌడ్, కంది రవీందర్‌రెడ్డి, జనగం రవీందర్, పోలోజు రాజు, తొగరు గణపతిరెడ్డి, రామగోని రాము, బొనగాల రమేష్‌గౌడ్, కొంపెల్లి రవికుమార్, నరిగె శివరాజు, కిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కుమారస్వామి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎర్రజెండా ముసుగులో భూదందా

### -పార్టీ పేరుచెప్పి భూములు కబ్జా చేస్తున్న నాయకులు-551/1 సర్వే నెంబర్ ప్రభుత్వ ఆర్డర్ భేఖాతర్

*మహబూబాబాద్, జూలై30, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో ఎర్రజెండా ముసుగులో కొందరు నాయకులు భూదందాలకు పాల్పడుతున్నారు. మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన ఎర్రోజు పద్మ తన భర్తపేరు సత్యనారాయణ(లేట్) మీద మహబూబాబాద్ పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో ఉన్న 551/1 సర్వే నెంబర్‌లో 200గజాల(ప్రొసిడింగ్ నెం.బి/7991/98) భూమిని 1998సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టాచేయించి ఇచ్చినట్లు ఎర్రోజు పద్మ తెలిపారు. ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ఇల్లు నిర్మించుకోలేక చుట్టూ కంచె వేసి డబ్బులు వచ్చాక ఇళ్ల నిర్మించుకుందా మనుకున్నానని, కొన్నిరోజుల తర్వాత ఇటీవల అట్టి స్థలాన్ని పరిశీలించగా అట్టి స్థలంలో ప్రభుత్వ ఉద్యోగి అయిన బానోత్ రాంజీ తండ్రి మంగ్య ఇతను అట్టి భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించాడని పద్మ ఆరోపించింది. దీంతో అతన్ని ప్రశ్నించగా ప్రభుత్వ ఉద్యోగి నాకు అమ్మాడని తెలిపారు. అదేవిధంగా అతన్ని మందలించగా నాకు ఎర్రజెండా పార్టీకి చెందిన వారు నాకు విక్రయించారని తెలిపడంతో నేను వారిని నా ఇంటి స్థలాన్ని మీరు ఎవరు విక్రయించాడానికి అని ప్రశ్నించగా వారందరు కలసి నన్ను బెదిరించి చంపుతామని హెచ్చరించారని ఆమె కుమారుడు ఎర్రోజు అశోక్ ఆరోపిస్తున్నాడు. అంతేగాకుండా నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో మాకు పార్టీ అండ ఉందని వారు హెచ్చరించినట్లు ఆమె పెర్కొంది. ఇప్పటికైనా ప్రభుత్వం అట్టి స్థలంపై విచారణ చేపట్టి అందులో ఇల్లు నిర్మించిన ప్రభుత్వ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని నా భూమిని నాకు ఇప్పించాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను వేడుకుంది.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రామాలయ నిర్మాణానికి 50వేల సాయం



*కురవి, జూలై30, ప్రభాతవార్త*

మండలంలోని తట్టుపల్లి గ్రామంలో రామాలయ నిర్మాణానికి రూ.50వేల ఆర్థిక సాయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి వైస్‌చైర్మన్, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోతు నెహ్రూనాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన దేవాలయాలు నిర్మించుకోవాలని, దేవాలయాల నిర్మాణాలకు నావంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రజలు, దేవుళ్ల దీవెనలతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. సహాయ సహకారాలు అందించిన నెహ్రూనాయక్‌కు కృతజ్ఞతలు తెలిపి వారివెంట కొనసాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్టీసెల్ వైస్‌చైర్మన్ గుగులోతు బాలునాయక్, మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, మాలోతు హరిలాల్, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు గుగులోతు బిక్కునాయక్, ఆదం, రాందాస్, చందులాల్, సురేష్, గుగులోతు నవీన్, తరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



*గార్ల, జులై30 ప్రభాతవార్త:*

ఎడతెరిపి లేకుండా కురిసిన భారివర్షాలకు పాఖాలయేటి పరివాహక ప్రాంతాలలో వందలాది ఎకరాల పంటపోలాలు నష్టపోయారని నష్టపోయిన రైతాంగానికి పంటనష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధి ఏటిపరివాహక ప్రాంతాలలోని పంటపోలాలను పార్టి రాష్ట్రకమిటి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వరద ప్రవాహానికి పంటపోలాలలో పంటలకు వీలుకాకుండా ఇసుకమేటవేసిందన్నారు. మండల వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను సర్వేచేసి అంచనా వేయాలని, నష్టపోయిన ఎకరాకు 50వేల చోప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలను ఉచితంగా అందజేయాలని కోరారు. గతంలోని భ్యాంకు రుణాలను మాఫిచేసి కొత్తరుణాలను అందజేయాలని, జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాలలో రైతులు నష్టపోయారని తక్షణం జిల్లా వ్యాప్తంగా నష్టపరిహారం చెల్లించాలని లేనియెడలా జిల్లా వ్యాప్తంగా పార్టి ఆద్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగం లోకేష్, సింగు రమేష్, చంటి, నాగేష్, గుండా సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, సిరమర్తి వెంకన్న, తదితరులున్నారు.

## టిపిసీసీ ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా వెంకట్‌నాయక్

*మహబూబాబాద్, జూలై30, ప్రభాతవార్త*



టిపిసీసీ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన గుగులోతు వెంకట్‌నాయక్‌ను టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. వెంకట్ నాయక్ గతంలో మానుకోట గ్రామపంచాయతీ గుమ్ముడూరు వార్డుమెంబర్‌గా, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శిగా, పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు చేపట్టాడు. వెంకట్‌నాయక్ సేవలను గుర్తించి కాంగ్రెస్‌పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసినందున ఏఐసీసీ ఆదివాసి జాతీయ చైర్మన్ శివాజీరావ్ మోగే ఆదేశాల మేరుకు డాక్టర్ బెల్లయ్యనాయక్ నియమించాడు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పార్టీ బలోపెతానికి ఆహర్నిశలు కృషిచేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ అభ్యర్థి గెలుపుకోసం తనవంతు కృషిచేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన టిపిసీసీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సర్పంచ్‌కి గుండెపోటు



*మరిపెడ, జూలై30, ప్రభాతవార్త*

మరిపెడ మండలంలోని కోట్యతండా గ్రామపంచాయతీ సర్పంచ్ తేజావత్ పోరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు గుండెపోటు వచ్చి అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు ఖమ్మం మమత హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాని ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ సర్పంచ్ చికిత్స పొందుతున్న ఖమ్మం జిల్లాలోని మమత హాస్పిటల్‌కు వెళ్లి సర్పంచ్ పోరి యోగక్షేమాలను ఆమె కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడోద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్ తదితరులు ఉన్నారు.

## దామోదర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నాగమణి



*గార్ల, జులై30 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటి ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ మహిళా నాయకురాలు, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ఇల్లందు నియోజకవర్గ సినియర్ నాయకులు సూరపురెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం నాయకులు డాక్టర్ రామచంద్రనాయక్, మండల నాయకులతో కలిసి లింగాల గ్రామంలోని ఆయన సొంతనివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్బంగా నియోజకవర్గం, మండల పార్టి వ్యవహారాలను అడిగి తెలుసుకొని ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టిని మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా కృషి చేయాలని ఈసందర్బంగా దామోదర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మండల బిసిసెల్ నాయకులు కొనకంచి రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు గోదాల మోహన్‌రెడ్డి, కొణతాల సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎబ్లాక్ అద్యక్షులు భీముడు, మండల యూత్ నాయకులు నవీన్, శ్రీనివాస్, బయ్యారం మండల యూత్ అద్యక్షులు చాట్ల సంపత్, తదితరులున్నారు.



## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

*డోర్నకల్,జూలై30, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మున్సిపాలిటిలో చైర్మన్ వీరన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ పలుఅంశాలపై చర్చించి అమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. ప్రజాఅవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయాలని ఆదేశించారు. వానాకాలం దృష్ట్యా విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఏఈ కిరణ్‌కు సూచించారు. తాగునీటి సమస్య ఉతప్పన్నం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, వైస్‌చైర్మన్ కోటిలింగం, కమీషనర్ మున్వర్‌అలీ, తహాశీల్దారు స్వాతిబిందు, డిఈ భద్రునాయక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి నిధులు కేటాంచాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై 30, ప్రభాతవార్త*



మహబూబాబాద్ పట్టణంలోని గంగమ్మ కమ్యూనిటిహాల్‌కు నిధులు కేటాయంచాలని జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మైసనాగయ్య కోరారు. ఆదివారం సంఘం నాయకులతో కలసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, సంఘం గౌరవ అధ్యక్షుడు డోలి సత్యనారాయణ, దేశబోయిన అనిల్, చుక్కల పరమేష్, కనకయ్య, విజయ్‌కుమార్, రాజన్న, సునిల్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా,వైద్య రంగాలను పట్టించుకోని మంత్రి

*తొర్రూరు రూరల్, జూలై 30, ప్రభాతవార్త*

నియోజకవర్గంలో గత 15ఏండ్లుగా పరిపాలిస్తున్న మంత్రి దయాకర్‌రావు ఏ ఒక్క పనిగా సరిగా చేయలేదని, విద్యా, వైద్యరంగాలను పూర్తిగా విస్మరించారని కాంగ్రెస్‌పార్టీ చర్లపాలెం యూత్ అధ్యక్షుడు ఎద్దు మహేష్‌యాదవ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మంత్రిస్థాయిలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. వర్షాలు వస్తే రోడ్లన్ని జలమయం అవుతున్నాయని అన్నారు. విద్యా, వైద్య రంగాలలో గత 30ఏండ్లుగా సేవలందిస్తున్న ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి రావడం జీర్ణించుకోలేని మంత్రి తన రాజకీయ లబ్ధికోసం విద్యార్థులకు సాయం చేస్తున్నట్లు మోసం చేస్తున్నారన్నారు. ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఎన్నికల్లో పోటీచేస్తే ఓడిపోతానన్న భయం వెంటాడి కపట సేవలను కనభరుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. భారీ వర్షాలతో ప్రజలు



అల్లాడుతుంటే కనీసం పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. నష్టపోయిన ప్రజానీకాన్ని వెంటనే ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పాలని చూస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*నెల్లికుదురు, జూలై 30, ప్రభాతవార్త*



భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులతోపాటు,వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథ నెల్లికుదురు మండల సంయుక్త కార్యదర్శి ఇరుగు అనీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని ఆలేరు,చెట్లముప్పారం గ్రామాల్లో బారీ వర్షాలకు పంటపొలాల్లో ఇసుకమేటలు వేసిన పొలాలను,ఆలేరులో కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలోని రైతులు,ప్రజలు వర్షాలకు ఇబ్బందులు పడ్తుంటే ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రం ఫాం హౌజ్‌కే పరిమితం కావడం సిగ్గుచేటన్నారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.30వేలు,ఇండ్లు కూలిన బాదితులకు రూ.3లక్షలు చెల్లించాలన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించాలని లేనియెడల రైతులతో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల వెంకన్న, రైతు సంఘం మండల నాయకులు ఆమంద వెంకన్న, రమేష్,శ్రీను,వెంకన్న,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భయంతొనే మీడియా పాఠశాలల్లోకి రావొద్దని ఆంక్షలు

*నెల్లికుదురు,జులై 30, ప్రభాతవార్త*



మీడియాను, విద్యార్థి సంఘాలను పాఠశాలల్లోకి రాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని మహాత్మా జ్యోతి రావుపూలే యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిరిగాని బిక్షపతిగౌడ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ..... ఇప్పటికే రాష్ట్రంలో వేలాధి బడులు మూసివేశారని,ఉన్న బడుల్లో టీచర్లు లేరని,పిల్లలకు కనీస సౌకర్యాలు లేవని ఇవీన్న మీడియా, విద్యార్థి సంఘాలు చూస్తే బైటకు వస్తాయని,వస్తే ప్రజలు ప్రభుత్వంపై తిరుగబడుతారని భయంతొనే ఈలాంటి దిక్కు మాలిన చర్యలకు పాల్పడుతుందన్నారు.ఏమి అడుకుండానే ఉచిత పథకాలు ప్రవేశపెట్టె ప్రభుత్వం,పేదల పిల్లలు చదువుకనే బడుల్లో ఇంత నిర్లక్ష్యమెందుకని ప్రశ్నించారు.ప్రభుత్వం భయం వీడి మీడియాను,విద్యార్థి సంఘాలను పాఠశాలల్లోకి అనుమతి ంచాలని, అప్పుడే ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని హెచ్చరించారు.

## పూర్తి ఫీజులు చెల్లించాలి

*ప్రభాతవార్త- హన్మకొండ:*

ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి లేఖ విడుదల చేశారు. ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ఎంసెట్‌లో ర్యాంకులు సంబంధం లేకుండా పూర్తి ఫీజు చెల్లించాలని జులై 31న మంత్రివర్గ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రికి కేటీఆర్‌కి హరీష్‌రావుకి విద్యాశాఖ మంత్రికి బీసీ సంక్షేమ శాఖ మంత్రికి బీసీ మంత్రులకు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశామని తెలియపేశారు. ప్రభుత్వానికి బీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ విద్యార్థులకి ఇంచ్చే ఫీజు రియంబర్స్‌మెంట్‌పైన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఫీజురియంబర్స్‌మెంట్ పైన తమ సానుకూలమైన వైఖరిని తెలియజేశారు. కాబట్టి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి ఎంటో కూడా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ సాధన కోసం ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

## యుద్ధ ప్రాతిపదికన భద్రకాళి చెరువుకు మరమ్మత్తు పనులు

**- సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించిన చీఫ్‌విప్**

*ప్రభాతవార్త- హన్మకొండ:*

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో భద్రకాళి చెరువుకు గండి పడిన నేపథ్యంలో తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టదానికి అట్టి కార్యక్రమాన్ని ప్రారంభి సుమారు 70 నుండి 80మంది సిబ్బంది శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు నిర్విరామంగా రేయింబవళ్లు శ్రమించి ఆదివారం ఉదయం ఆరు గంటల నుండి గండిని పూడ్చిన బల్దియా ఇంజనీరింగ్ నీటిపారుదల శాఖ, పోలీస్‌శాఖ అధిఆకరులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అభినందించారు. ప్రజలకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా ఆపరేషన్ పూర్తి చేసి విజయవంతంగా అట్టి కార్యక్రమాన్ని సక్సెస్ చేసి గండిని పూడ్చిన నేపథ్యంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న చలో కలెక్టరేట్

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

*ప్రభాతవార్త- హన్మకొండ:*

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డబుల్‌బెడ్ రూములు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటుకు ఆగస్టు 7న సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి అన్నారు. ఆదివారం ఎఆర్‌ఆర్ కాలనీలో సిపిఐ శాఖ సమావేశం కుడిస్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆగస్టు 7న పేదల ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించుటకు ఐదు లక్షల రూపాయలు జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించుటకు యువతను ఆదుకోవాలని, రైతులు తీసుకున్న పాత బకాయిలను మాఫీ చేయాలని, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డ్సు అందించాలని, వయోవృద్ధులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు అందించాలనే డిమాండ్లతో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు.

# తొర్రూరు వార్త

## బాధితున్ని డాక్టర్ మురళినాయక్ పరామర్శా

*నెల్లికుదురు, జూలై 30, ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య చేయ్యి విరుగడంతో యాకయ్య ఇంటివద్దకు వెళ్ళి పరమార్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,కాచికల్ గ్రామపార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్‌రెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, మాజీ సరంచ్ బండారి మల్లయ్య,యూత్ విభాగం మండల అధ్యక్షులు గోగుల అశోక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బాస్కర్ నాయక్, గ్రామ నాయకులు సొంటిరెడ్డి అశోక్‌రెడ్డి,పనికర విజేందర్, కర్ర వెంకట్‌రెడ్డి,జిలుకర కరుణాకర్, ఘటిగొర్ల సింహాద్రీ,కాకర్ల వెంకటేష్, హరికృష్ణ,ఉపేందర్,నరాల కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గుర్తించే వరకు పోరాటం అగదు

*ఇనుగుర్తి, జూలై 30, ప్రభాతవార్త*



జిపి కార్మికులను ప్రభుత్వం గుర్తించి సమస్యలను తీర్చేవరకు పోరాటం ఆగదని అసంఘం మండల అధ్యక్షులు బొళ్ళ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిపి కార్మికులు చేస్తున్న దీక్ష 25వ రోజుకు చేరుకోగా,మండల కేంద్రంలోని కేసముద్రం,నెల్లికుదురు రహాదారిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జిపి కార్మీకులకు కనీస వేతనం రూ.26వేలు, రూ.10లక్షలు ప్రమాధ బీమా,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన కార్మీకులు యాకలక్ష్మి,యాకమ్మ, ఎల్లమ్మ,యాకయ్య,గడ్డం యాదగిరి,నలమాస శ్రీను,ధరావత్ వీరు,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వు మత్తడి కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

*ఇనుగుర్తి, జులై 30, ప్రభాతవార్త*

మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఊర చెర్వుమత్తడి కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామసర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ....ఊర చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు రెండు ప్రదేశాల్లో గండ్లు పెట్టారని,దీనితో నీరు వృధాగా పోతున్న క్రమంలో తాము స్పందించి హుటాహుటినా సిబ్బందితో చేరుకుని ఇసుక భస్తాలతో సంబందిత గండ్లను పూడ్చివేశామన్నారు. గతంలో కూడ ఇదే విదంగా చెరువు మత్తడి పోసే దశకు వచ్చినప్పుడు ఇదే విదంగా గండ్లు పెట్టెవారన్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు కారకులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు నిడిగంటి చంద్రమౌళి,గుడాల బుచ్చిరెడ్డి,కురుముల శంకరయ్య,కుమార్‌రెడ్డి,తూళ్ళ యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# వరద భాధితులకు బియ్యం అందజేత

గూడూరు, జూలై 30, ప్రభాతవార్త

ములుగు ప్రాంతంలో వరద ముంపుకు గురైన కుటుంబాలకు సాయమందించే లక్ష్యంతో గూడూరు మండలానికి చెందిన ఓ మిత్రమండలి ఆధ్వర్యంలో 20 క్వింటాళ్ల బియ్యాన్ని(40బస్తాలు) ఆదివారం అందజేసారు. ఈమేరకు ఈ మిత్రబృందం ములుగు ఎమ్మెల్యే ధనసరి సతీక్కను కలిసి తాము తీసుకువెల్లిన బియ్యం బస్తాలను అప్పగించారు. ములుగు ప్రాంతంలో భారీ వర్షాల నేపథ్యంలో అనేక గ్రామాల్లో ఇళ్లు కూలిపోయి అనేక కుటుంబాలు నిర్వాసితులైన విశయం తెలిసిందే. నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమకు చేతనైన రీతిలో సాయమందించాలని ఎమ్మెల్యే



సీతక్క అభ్యర్థించిన మేరకు వివిధ ప్రాంతాల నుండి అనేక మంది సానుకులంగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో గూడూరు మండలానికి చెందిన 1998–99 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం కూడా స్పందించింది. వెంటనే తమ వంతుగా 20 క్వింటాళ్ల బియ్యం సేకరించి ఆదివారం ములుగుకు తరలించి ఎమ్మెల్యే సీతక్కకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బుడిగె సతీష్, అబ్బు మహేందర్‌రెడ్డి, దూడె నరేష్, మందుల శ్రావణ్, పేరాల రాము, ముంజాల పూర్ణచందర్, బత్తుల శ్రీనివాస్, ఐనవోలు శ్రీధర్, బురాన్, గోరెబాబు, గజ్జి మల్లయ్య, సమ్మెట స్వామి పాల్గొనగా తన పిలుపు విని స్పందించినందుకు ఎమ్మెల్యే వీరిని అభినందించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి

గంగారం, జూలై 30, ప్రభాతవార్త



గంగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్దిదారులకు మంజూరైన సిఎం సహాయనిధి ఆర్థికసహాయ చెక్కులను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య అందజేసారు. ఈమేరకు ఆదివారం గంగారం మండల కేంద్రంలో ఈ చెక్కులను లబ్దిదారుల చేతికిచ్చారు. ఈ సందర్భంగా ఇర్పసూరయ్య మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మండలానికి చెందిన కోణం విజయ, భూక్య ఈర్య, ఇస్లావత్ బుజ్జిలకు సిఎం సహాయనిధి నుండి రూ. 74వేలు మంజూరైనట్లు తెలిపారు. సదరు చెక్కులను ఎమ్మెల్యే నుండి తీసుకొని లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఈసం సమ్మయ్య, ఇర్ప రఘుపతి, ఇర్ప రామకృష్ణ పాల్గొన్నారు.

## ఐఐటి అడ్మిషన్ కొరకు ఆర్థికసాయం

గూడూరు, జూలై 30, ప్రభాతవార్త

ఓ నిరుపేద విద్యార్థికి జమ్మూ కశ్మీర్‌లోని ఐఐటిలో ప్రవేశం కొరకు తమ సంస్థ ద్వారా ఆర్థికసాయం అందజేసినట్లు ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు టెలికాం సీనియర్ రెసెర్చ్ ఇంజనీర్, మండలంలోని దామరవంచ గురుకుల విద్యాలయ పూర్వ విద్యార్థి మోహన్ తెలిపారు. నల్లగొండ జిల్లాకు చెందిన లావురి బాలాజీ జమ్మూలోని ఐఐటి కాలేజీలో ప్రవేశానికి అర్హత సాధించాడు. కాగా ప్రవేశానికి అతని పేదరికం అడ్డురావడంతో ఆర్థికసాయం కోసం అర్థించాడు. దీనికి స్పందించిన తమ స ంస్థ పలువురు విద్యావంతుల నుండి విరాళాలు సేకరించి విద్యార్థి అడ్మిషన్‌కు అవసరమైన మొత్తం రూ.21వేలు అతనికి ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా అందజేసినట్లు మోహన్ తెలిపారు. ఈ విద్యార్థికి భవిశ్యత్తులో కూడా తమ సంస్థ సపోర్టు ఉంటుందన్నారు. తమ సంస్థ ద్వారా విద్య, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, విద్యావంతులు, సామాజిక సేవా దృక్పథం కలిగిన వారు తమ సంస్థలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా ఐఐటి అడ్మిషన్ కొరకు విద్యార్థికి ఆర్థికసాయానికి విరాళాలందజేసినవారికి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల నిత్యావసర పంపిణీలో ఘర్షణ

భూపాలపల్లి రూరల్, జూలై 30, ప్రభాతవార్త

మండలంలోని మోరంచపల్లి గ్రామంలో వరద ముంపు బాధితులకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులకు, భూపాలపల్లి సిఐ రాంనర్సింహరెడ్డికి స్వల్ప వాగ్వాదం జరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా చూడాలని , వాహనాన్ని పక్కకుబెట్టాలని తెలిపారు. బాధిత ప్రజలకు సరుకులు పంపిణీ చేస్తే కొంతమంది కావాలనే ఇబ్బందులను గురి చేస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు.

## ముంపు భాధితులకు సరుకులు అందజేసిన ఎంపి

కేసముద్రం, జూలై 30, ప్రభాతవార్త


ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని అర్పనపల్లి గ్రామంలో ఇళ్లు వరద ముంపుకు గురైన వడ్డెర కాలనీ వాసులకు మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను అందజేసారు. ఈమేరకు ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించిన ఎంపి కవిత వాగు వరద నీటి ముంపుకు గురైన 45 కుటుంబాల వారిని పరామర్శించి సరుకులు అందజేసారు. వారికి ధైర్యం చెప్పారు. ప్రజల సంక్షేమం కొరకే కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఇళ్లు ధ్వంసమైన వారికి డబుల్ బెడ్‌రూం గృహాలు మంజూరు చేయాలని కాలనీ వాసులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎంపి స్పందించారు. అర్హులైన వారిని గుర్తించి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంధసిరి స్వరూపసోమయ్య, ఉపసర్పంచ్ గంధసిరి రాజేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, మాజీ మార్కెట్ చైర్మన్‌లు మ్రి నారాయణరావు, పర్కాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు భట్టు శ్రీనివాస్, సారయ్య, ఎంపిటిసి సునిత, షేక్ జానీ, సంతోష్, రాజు, ఉప్పలయ్య, భరత్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆధ్వర్యంలో...

మండలంలోని ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల్లో భారీ వర్షాలకు ఇళ్లు కోల్పోయిన భాధితులకు టియుడబ్ల్యుజె–143 మండలశాఖ అధ్యక్షుడు ఎస్లఖ సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. ఈ సందర భ్ంగా అర్పనపల్లి గ్రామానికి చెందిన ఓ దివ్యాంగునికి, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బోనగిరి పుల్లయ్య, కొక్కొండ కౌసల్యలకు నిత్యావసర సరుకులను అందజేసారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడమే కాకుండా జర్నలిస్టులు ప్రజల కష్టాల్లో కూడా నేరుగా పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు శీలం దామోదర్, వెల్పుల రేవంత్, తాడూరి ఉమేష్, రవిచంద్ర, ప్రశాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ సహకారంతో మండలంలోని ధనసరి గ్రామ కాంగ్రెస్‌పార్టీ శాఖ ఆధ్వర్యంలో కేసముద్రం, ధనసరి గ్రామాలకు చెందిన పేద వారికి నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం అందజేసారు. అదేవిధంగా ధనసరి గ్రామానికి చెందిన చుక్కమ్మ అనారోగ్యంతో భాధపడుతుండగా ఆమెను పరామర్శించి ఆర్థికసాయమందించారు. ఇటీవల మృతి చెందిన మంచు భార్గవి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, పార్టీ గ్రామ అధ్యక్షుడు గోపాల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు కొండా సురేష్, నరేందర్‌రెడ్డి, సత్యానందం, యాదగిరి, సుధాకర్, విరేష్, అజిత్‌రెడ్డి, సన్ని, సుమన్, సంపత్, శంకర్‌లింగం, మురళి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## సమ్మె చేస్తూనే పారిశుద్య సేవా కార్యక్రమాలు

గూడూరు, జూలై 30, ప్రభాతవార్త



తమ డిమాండ్ల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మెలో కొనసాగుతున్న పంచాయతి కార్మికులు పారిశుద్యంపై ద్రుష్టి సారించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాలన్నీ జలమయమవడమే కాకుండా పరిశుభ్రతకు దూరమయ్యాయి. ఈ క్రమంలో పంచాయతి కార్మికులు తమ సేవా భావాన్ని ప్రకటించారు. పంచాయతి ఉద్యోగులు, కార్మికుల ఐక్య కారా ్యచరణ సమితి (జెఎసి) నిర్ణయం మేరకు గ్రామాల్లో రెండు రోజుల పాటు పారిశుద్య సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి పంచాయతి పారిశుద్య కార్మికులు వీధులను శుభ్రం చేసారు. రహదారుల వెంట నిండిపోయిన చెత్తను ఎత్తిపోసారు. వర్షం కారణంగా ఏర్పడిన వాతావరణ మార్పులకు సీజనల్ వ్యాధులు విజ్రుంభించే అవకాశం ఉన్నందున పారిశుద్య పనులు అవసరమని భావించి ఈ సేవా కార్యక్రమాలు చేపట్టిన స్థానిక జెఎసి నాయకులు తెలిపారు. ఇదిలా ఉండగా తమ పనుల అనంతరం తిరిగి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి హాజరై సమ్మెలో పాల్గొన్నారు. వీరు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 25వ రోజుకు చేరుకుంది.

## చెరువులో పడి గేదె మృతి



గూడూరు, జూలై 30, ప్రభాతవార్త

మేతకని వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో శనివారం జరిగింది. చంద్రుగూడెంలో నివాసముంటున్న మట్టెవాడ వాసి ఎండి షాబుద్దీన్‌కు చెందిన గేదె ఆ గ్రామ శివారులోని చంద్రునిచెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. కనిపించకుండా పోయిన గేదె మృతదేహం శనివారం సదరు యజమాని గుర్తించి బోరున విలపించాడు. మృతి చెందిన గేదె విలువ రూ.65 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తనకు సాయం చేయాలని షాబుద్దీన్ విజ్ఞప్తి చేసాడు.

## బిఆర్ఎస్ బిసిసెల్ ఉపాధ్యక్షుడిగా కుమారస్వామి

కేసముద్రం, జూలై 30, ప్రభాతవార్త

బిఆర్ఎస్‌పార్టీ బిసి సెల్ మండల ఉపాధ్యక్షుడిగా ధన్నసరి గ్రామానికి చెందిన బుర్ర కుమారస్వామి నియామకమయ్యారు. ఈమేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నజీర అహ్మద్ కుమారస్వామికి నియామక పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, ఎంపిటిసి సట్ల వెంకన్న, పార్టీ నాయకులు దుర్గేష్, రవీందర్‌రెడ్డి, వీరునాయక్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# మారేడుగొండ చెరువును పరిశీలించిన మంత్రి సత్యవతి

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

వరదనీటిలో కాలిబాటన నడిచి వెళ్లి

బండ నరసయ్య కుటుంబానికి పరామర్శ

రోడ్డుకు, చెరువుకు మరమ్మతులు చేపడతాం

స్త్రీ శిశు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి

**ములుగు,ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట, లక్ష్మీదేవిపేట శివారులో ఉన్న మారేడు గొండ చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయి ముగ్గురు గల్లంతుకాగా, వేలాది ఎకరాల పంట పొలాలు రైతులు నష్టపోయారు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐబి సీఈ విజయ భాస్కర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీపీ భర్త బుర్ర సమ్మయ్య, డిసిసిబి డైరెక్టర్లు ఎర్రబెల్లి గోపాల్ రావు, మాడ్గుల రమేష్, మేడారం ట్రస్టుబోర్డు చైర్మన్ తండ రమేష్‌లతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి మారేడు గొండ చెరువు వద్దకు చేరుకొని చెరువు తెగిన తీరును పంట పొలాలు కొట్టుకుపోయి ఇసుకమేటలు వేసిన తీరును పరిశీలించారు. దాదాపు కిలోమీటరు మేర రోడ్డు ధ్వంసం కాగా కొంత దూరం ట్రాక్టర్‌పై అక్కడి నుండి వరద, బురద నీటిలో కాలినడకన బూర్గుపేట గ్రామానికి చేరుకొని మృతి చెందిన సారయ్య కుటుంబాన్ని పరామార్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి ఓదార్చారు. అక్కడున్న బాధిత ప్రజలను సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన మిగతా ఇద్దరు వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారని వీలైనంత త్వరగా వారిగి గుర్తిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వరదలో మృతి చెందిన వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించి ఆదుకుంటుందని తెలిపారు. అలాగే మారేడు గొండ చెరువు తెగి నష్టపోయిన రైతులను సిఎం కేసిఆర్ ఆదుకుంటారని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వీలైనంత త్వరలో రోడ్డును మరమ్మతులు చేయిస్తామని, అలాగే చెరువుకు పడ్డ గండ్లను పూడ్చివేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కరంటు పునరుద్ధరించాలని, లోతట్టు గ్రామాల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, చెరువు గండ్లను పూడ్చివేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్సై తాజోద్దీన్‌లు బందోబస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శ్రీపతి, తహసీల్దార్ మంజుల, డిఎల్‌పిఓ, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, సర్పంచులు గట్టు కుమార స్వామి, పోలం లక్ష్మయ్య, మేడబోయిన అశోక్, బొజ్జ జగన్మోహన్ రావు, ఎంపీటీసీ పత్రి దశరథం, రైతు బంధు సమితి నాయకులు వీరగాని సాంబయ్య, కూరేళ్ల రామాచారి, నాయకులు డోలి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, బుల్లెట్ ఓదెలు, ఆత్మ డైరెక్టర్ చంద చక్రపాణి, అంతటి రాము, జగ్‌రాం, ముడిగె రాజ్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర్ రావు, డీఈ రవీందర్ రెడ్డి, ఏఈ శ్రీకాంత్, ఆర్ అండ్ బి ఏఈ రాకేశ్, కరంటు ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# వాగు నీట మునిగిన పంట పొలాలు

## 300 ఎకరాల్లో నష్టం జరిగినట్లు నివేదిక

**గూడూరు, జూలై 30, ప్రభాతవార్త**

ఎడతెరిపిలేని వర్షాలు కొందరు రైతులకు ఆనందాన్నిస్తే కొందరు రైతులను విశాదంలో ముంచింది. వర్షాలు వెనకాముందైనా వాగు ప్రవహిస్తే తమ పంటలు బాగానే సాగవుతాయని భావించిన మండలంలోని పాకాల వాగు పరీవాహక ప్రాంత రైతులు కొందరు నెల రోజుల క్రితమే నార్లు పోసి నాట్లు వేసారు. ఇటీవలి కొన్ని సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా మొన్నటి వర్షాలకు ఉధృతంగా పాకాలవాగు ప్రవహించడంతో ఇరువైపులా ఉన్న పొలాలు కాస్తా ముంపుకు గురయ్యాయి. ఇసుక మేటలు పెట్టాయి. దీంతో సదరు రైతులకు మనోవేదన తప్పలేదు. వాగు ప్రవాహం రెండువైపులా చాలా దూరం విస్తరించి ప్రవహించింది. దీంతో వాగు ఒడ్డున ఉన్న పంట పొలాలతో పాటు రోడ్లు, ఇతర కట్టడాలు ముంపుకు గురై ధ్వంసమయ్యాయి. మక్క, పత్తి, మిరప సాగు చేస్తున్న రైతులు కూడా పాక్షిక నష్టాన్ని చవి చూడాల్సి వచ్చిందంటున్నారు. వర్షపు నీరు చెలకల్లో నిలిచి మొలకలు జాలు పట్టి పోయాయని అవి చేతికొచ్చేది రానిది ఇప్పుడే చెప్పలేమని రైతులు తెలిపారు. మండలంలోని భూపతిపేట ప్రాంతం నుండి అటు లక్ష్మీపురం గ్రామాల వరకు పలు గ్రామాలు పాకాల పరీవాహక ప్రాంతం కింద ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన పలువురు రైతులు సాగు చేస్తున్న వరి పొలాలు వాగు నీట మునిగిపోయాయి. వరి పంట అ డ్రసే లేకుండా కొన్నిచోట్ల ఇసుక మేటలు పెట్టాయి. కాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక వ్యవసాయశాఖ అధికారులు మండలంలో 300 ఎకరాల్లో వరి పంటలు ముంపుకు గురైనట్లు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది. భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని రైతు సంఘాలు, విపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు.





# అధికారులు లక్ష్యాలను పూర్తిచేసి జిల్లాను ప్రథమస్థానంలో నిలుపాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కేంద్ర బృందం జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్ అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులందరూ వెంటనే లక్ష్యం పూర్తిచేసి జిల్లాను జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో నిలుపేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది వందశాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ మిషన్ అమలుతీరు పారిశుధ్య ప్రగతిపై ప్రత్యేక అధికారులకు కేటాయించిన పనుల పురోగతిపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ రెండుగుంతల మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మాణం, తడిచెత్త పొడిచెత్త వేరుచేయడం, ప్రతీ మురుగు కాలువ చివరన సామూహిక ఇంకుడుగుంత తదితర అంశాలపై మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యం రెండురోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర బృందం జిల్లాలో స్వచ్ఛభారత్ మిషన్ అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులందరూ వెంటనే లక్ష్యం పూర్తిచేసి జిల్లాను జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో నిలుపేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది వందశాతం పూర్తిచేయాలని తెలిపారు. టెలీకాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడినడ, డీపీఓ రంగాచారి, జడ్పీ సీవో వసంత, సీపీవో ఇస్మాయిల్, స్వచ్ఛభారత్ మిషన్ డీసీ కర్ణాకర్, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితర సిబ్బంది ఉన్నారు.



# రోడ్లపైకి చేరిన నీరు

## పట్టించుకోని అధికారులు.. శంకుస్థాపనలు చేసిన పనులు ఎప్పుడు చేపడుతారు



**కురవి,జూలై30,ప్రభాతవార్త**

వర్షం వచ్చిందంటే చాలు ఆ గ్రామంలోరోడ్లపై నీరుచేరుతుంది. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో మురుగుకాలువలు సరిగా లేకపోవడంతో రోడ్లపైకి మురుగునీరు చేరి దుర్వాసనతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో రోడ్లు, సైడ్‌డ్రైనేజ్ వ్యవస్థను అభివృద్ధి పరిచి కొత్తవి నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. చినుకు పడితే చాలు రోడ్లపైనీరు చెరడంతో దీనికి తోడు గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల వచ్చే వర్షపు నీటితో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రడ్లోపైనే మురుగునీరు చేరడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించి గ్రామంలో సీసీరోడ్లు, మన ఊరు మనబడి కార్యక్రమాలను త్వరగా ప్రారంభించి గ్రామస్థుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలో సీసీరోడ్లు, మురుగు కాలువలను ఏర్పాటు చేసి నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోని వర్షాకాలంలో వ్యాదులు ప్రబలకుండా చూడాలని గ్రామప్రజలు కోరుకుంటున్నారు.

# ఏలేశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

చల్పాక గ్రామం నుండి పడవలో జంపన్న వాగు దాటి భారీ వర్షాలు, వరదల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న 70 కుటుంబాలకు కిరాణ కిట్‌ల పంపిణీకి హాజరయ్యారు. గ్రామస్తులతో మాట్లాడి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ ద్వారా తక్షణ సహాయం కిరాణ కిట్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా తహసిల్దార్ ఏటూరునాగారం నుండి వివరణాత్మక ప్రతిపాదనలను పొంది, బాధిత కుటుంబాలకు గిరిజన సహాయ నిధి కింద ఐటీడీఏ నుండి ఆర్థిక సహాయం విడుదల చేయబడుతుందన్నారు. గ్రామంలో పారిశుధ్యం ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జె.వసంతరావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా పరిషత్, ఏటూరునాగారం మండల ప్రత్యేక అధికారి ప్రసూనారాణి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.రాజ్‌కుమార్, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు, తహసిల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ కుమార్, ఎంపిటిసి చల్పాక కోట నర్సిములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



